సంక్షేమంచుట్టు ఇంకా
సర్కారు భ్రమణం
అస్తవ్యస్థ ఆర్థికం
అడ్డంకుల గమనం.

ఉచితాలు సంక్షేమం
ఊపిరికై నిధుల కొరత
కనిపించని పన్నులెన్నో
కొలువుదీరే నిత్య చరిత

చురక

-వేల్పుల నారాయణ
9440433475

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


## శాసనసభ 20వ తేదీకి వాయిదా..

హైదరాబాద్, డిసెంబర్ 16:తెలంగాణ శాసనసభ 20వ తేదీకి వాయిదాపడింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది.

తీర్మానం ఆమోదం తర్వాత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారానికి శాసనసభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అధికార, ప్రతిపక్షాల మాటల యుద్ధం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పాటు మంత్రులు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు తిప్పికొట్టారు.


హైదరాబాద్ ఆదివారం 17-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:110 పేజీలు:6 వెల: రూ.1/-


# కేసీఆర్, హరీశ్ రావుకు మంత్రి పదవులిచ్చిందే కాంగ్రెస్-సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, డిసెంబర్ 16:అసెంబ్లీలో కేటీఆర్ కాంగ్రెస్ పై విమర్శలతో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ మాటలకు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్, హరీష్‌రావుకు మంత్రి పదువులు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వమేనని చురకలాంటించారు. కొంతమంది ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామ్యం స్ఫూర్తి అర్థం కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గా కేసీఆర్ కు అవకాశం కల్పించిందే కాంగ్రెస్ అని తెలిపారు. కేసీఆర్ కు మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ పేర్కొన్నారు. అవకాశం ఇస్తే కేసీఆర్ సింగిల్ విండో చైర్మన్ గా ఓడిపోయారని తెలిపారు. కేసీఆర్ ను కేంద్రంలో షిప్పింగ్ శాఖ, కార్మిక శాఖ మంత్రిని చేసిందే కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాకుండానే హరీశ్ రావుకు మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. పోతిరెడ్డిపాడుపై గతంలో టి.జనార్ధన్ రెడ్డి మాట్లాడారని తెలిపారు. జూన్ 2, 2014 నుంచి పదేళ్లపాటు జరిగిన విధ్వంసంపై చర్చించాలని సూచించారు. సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

### కెటిఆర్ - రేవంత్ లడాయి
### - ఆచ్చోసిన అంబోతులంటూ సభ నాయకుడి విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 16:కేటీఆర్ మేనేజ్ మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చారని ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి.. అసెంబ్లీలో కెటిఆర్ చేసిన ప్రసంగానికి కౌంటర్ ఇస్తూ, కేసీఆర్‌కు రాజకీయ జీవితం ప్రసాదించింది కాంగ్రెస్సేనని మర్చిపోవద్దని రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలనలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, సింగిల్ విండో చైర్మెన్ గా ఓడినా కేసీఆర్ ను మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. వైఎస్ఆర్ పాలనలో కేసీఆర్ కుటుంబం నుంచి ఎమ్మెల్యే గా లేకుండా మంత్రిగా చేశారని తెలిపారు . ప్రజాస్వామ్యంలో 49 శాతానికి 51 శాతానికి చాలా తేడా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. 51 శాతం నెంబర్ ఉన్నవారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. ప్రజాస్వామ్యంలో 49 శాతానికి సున్నా వాల్యూ అని తెలిపారు. నా రిప్లే గురించి బీఆర్ఎస్ తహతహలాడుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. అచ్చోసిన ఆంబోతులం .. పోడియంకి వస్తాం అనే అహం పనికిరాదని దుయ్యబట్టారు. దీనిపై కెటిఆర్ ఘాటుగా స్పందిస్తూ, తెలంగాణ ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని.. ఢిల్లీ నామినేట్ చేసిన ముఖ్యమంత్రి అని రేవంత్ ను దెప్పిపొడిచారు. తనను సీఎం ఎన్ఆర్ఐ అంటున్నారని ఎన్ఆర్ఐని తీసుకొచ్చి పార్టీ అధ్యక్షురాలిని చేసింది ఏ పార్టీనో చెప్పాలన్నారు కెటిఆర్ . ఎన్ఆర్ఐలకు టికెట్‌లు అమ్ముకున్నది ఎవరో చెప్పాలన్నారు. కేకే మహేంధర్ రెడ్డి సీటు గుంజుకుని కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని రేవంత్ అనగా.. చీమల పుట్టలాంటి కాంగ్రెస్‌లోకి చొరబడింది రేవంత్ రెడ్డే అన్నారు. కేటీఆర్ ది మేనేజ్‌మెంట్ కోటా అని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# 'వీక్షిత్ భరత్ సంకల్ప' యాత్రను ప్రారంభించిన గవర్నర్ తమిళి సై



హైదరాబాద్, డిసెంబర్ 16:గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించడం కోసమే వీక్షిత్ సంకల్ప యాత్ర ఉద్దేశమని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం బొమ్మరాసిపేటలో భారత్ సంకల్ప యాత్రను ఆమె ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో దూర దృష్టితో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన ఎన్నో కార్యక్రమాలను భారతదేశ ప్రజలందరికీ తెలిసే విధంగా రథయాత్రను ప్రారంభించడం జరుగుతుందని గవర్నర్ తమిళి సై అన్నారు. దేశం అంతటా మూడు వేల రథాలు ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి నరేంద్ర మోడీ చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా తెలిసే విధంగా రథయాత్రను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వైజర్ శాంతమను, జనరల్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ అనిత లాలయ్య, ఎంపీపీ దాసరి యెల్లుబాయి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నాయకులే
## -మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు, నిధుల విషయంలో అన్యాయం జరుగుతున్నప్పటికీ, పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నాయకులే అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సాగు, తాగు నీటికి దిక్కు లేదు. కరెంట్ అనేది అడ్రస్సే లేదు. నల్లగొండలో ఫ్లోరోసిస్‌తో లక్షన్నర మంది నడుములు వంగిపోతుంటే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా మాట్లాడలేదు. దేవరకొండలో పసిపిల్లల అమ్మకాలు, పాతబస్తీలో మైనార్టీ తీరని బాలికల వివాహాలు, మహబూబ్‌నగర్‌లో గంజి కేంద్రాలు, పాలమూరు నుంచే ప్రతి సంవత్సరం 14 లక్షల మంది వలసలు పోయే వారని కేటీఆర్ గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి రోజు రెండు బస్సులు ముంబైకి పోయేవి. నారాయణపేట, మక్తల్‌లో కూడా ఇదే పరిస్థితి. వలసలు చూసి కన్నీళ్లు కార్చేవారు. మహబూబ్‌నగర్‌లో 50 ఎకరాలు ఉన్న రైతు గుంపు మేస్త్రీగా పని చేసుకునే దుస్థితి. కూలీ చేసుకునే దుస్థితి అని కేటీఆర్ గుర్తు చేశారు.పదేండ్లు విధ్వంసం జరిగిందన్నారు. మరి 50 ఏండ్ల విధ్వంసం గురించి కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. జీవన విధ్వంసం చెప్పాలి. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేరు ప్రస్తావించారు. గత ముఖ్యమంత్రుల పేర్లు తీసుకున్నారు. పొన్నం ప్రభాకర్ ఏపీ చరిత్ర మాట్లాడొద్దు అంటారు. వాస్తవాలు చెప్పాలి కదా..? సాగునీరు, తాగునీరు, కరెంట్ ఇవ్వలేని అసమర్థత గురించి చెప్పే ఉలికిపాటు ఎందుకు..? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉల్క ఢీకొట్టడంతో కచ్‌లో ఏర్పడిన భారీ క్రేటర్..!
## - కేరళ శాస్త్రవేత్తల పరిశోధనలో కీలక విషయాలు..!

నల్గొండ , డిసెంబర్ 16: గుజరాత్ కచ్‌లోని భారీ క్రేటర్ ఉల్క ఢీకొట్టడంతో వల్లే ఏర్పడిందని కేరళ యూనివర్సిటీకి చెందిన జియాలజిస్టుల బృందం పరిశోధనలో వెల్లడైందని తెలిపింది. భూమిపై మానవ నాగరికత ప్రారంభమైనప్పటి నుంచి భారత్‌లో భారీ క్రేటర్‌ను గుర్తించడం ఇదే తొలిసారని పరిశోధనా బృందం వెల్లడించింది. జియాలజిస్టుల బృందం కచ్‌లోని కేటర్ సైట్ నుంచి లభించిన రాళ్లను విశ్లేషించగా.. ఆ రాళ్లు ఉల్కలోని భాగమేనని పరిశోధనలో వెల్లడైంది. ఈ ఉల్క సుమారు 6900 సంవత్సరాల కిందట భూమిని ఢీకొట్టిందని, సమయంలో నాగరికత కూడా విలసిల్లేదని పరిశోధకులు భావిస్తున్నారు. సింధులోయ నాగరికత ప్రపంచంలోని పునారత నాగరికతల్లో ఒకటి. నేచర్ మ్యాగజైన్‌లో పరిశోధనా కథనం ప్రచురితమైంది.

సింధు లోయ నాగరికత కనీసం 8వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ప్రస్తుతం సింధు లోయ నాగరికత గురించి మెరుగైన సమాచారం పొందవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఉల్క దాదాపు 6,900 సంవత్సరాల కిందట భూమిని ఢీకొట్టిందని ప్రస్తుతం చెప్పగలమని.. అయితే, ఖచ్చితమైన తేదీతో పాటు దాని ప్రభావం ఎలా ఉందనేది ఇంకా గుర్తించలేదని శాస్త్రవేత్తల బృందానికి నాయకత్వం వహించిన జియాలజిస్ట్ కేఎస్ సజిన్‌కుమార్ పేర్కొన్నారు. గుజరాత్ కచ్‌లోని క్రేటర్ రీసెర్చ్ సెంటర్ నెలకొల్పాలని ప్రధాని మోదీకి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో గుర్తించిన నాల్గో క్రేటర్ కాగా.. భారత బృందం క్రేటర్‌ను కనుగొన్న తొలి క్రేటర్ ఇదే. అంతకు ముందు మూడు క్రేటర్లను విదేశీ శాస్త్రవేత్తలు గుర్తించారు.

200 కిలోమీటర్ల దూరంలోనే..

సింధు లోయ నాగరికత ఉన్న ప్రాంతానికి కేవలం 200 కిలోమీటర్ల దూరంలోనే ఈ క్రేటర్ ఉన్నది. అయితే, ఉల్క భూమిని ఢీకొట్టడం వల్లే సింధు నాగరికత అంతమైందా.. దానికి మరేమైనా కారణం ఉందా అనేదిపై శాస్త్రవేత్తలను అయోమయానికి గురి చేస్తున్నది. క్రేటర్ దాదాపు రెండు కిలోమీటర్ల వెడెల్పు ఉంది. దాదాపు 100-200 మీటర్ల వెడెల్పు ఉన్న ఉల్క కారణంగా విశాలమైన క్రేటర్ ఏర్పడి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఉల్క ఢీకొట్టిన సమయంలో క్రేటర్ నుంచి వెలువడిన దుమ్ము తొలగేందుకు దాదాపు నెల రోజుల వరకు సమయం పట్టి ఉండవచ్చని పేర్కొంటున్నారు.

# మంత్రులను కలిసి సన్మానించిన కాంగ్రెస్ నేతలు




ఖమ్మం, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, తనికెళ్ళ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకంచి మోషే, షేక్ రంజాన్, ఇజ్జగాని శివ, బండారు శ్రీను, షేక్ గాలిబ్, తదితరులు పాల్గొన్నారు.

### నేటి కందం- నేటికి అందం

ఆమనులను వినిపించెడి
కోమలమగు పరికరమును ఘోరుని దయతో
ధీమతి-మార్కొని-కనుగొని
శేముషినిడ రేడియోకు స్టేషను గట్టెన్ ?

( 17-12-1902 రేడియోను కనుక్కున్న మార్కొని
మొదటి రేడియో స్టేషన్ నిర్మించినరోజు )



-రాధశ్రీ
సెల్:9494481210

# విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు ప్రధాని నివాళులు



న్యూ డిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు ప్రదాని నరేంద్ర మోడీ నివాళులు అర్పించారు. 1971 యుద్ధం లో భారత్ పాకిస్థాన్ పై విజయం సాధించింది. సరిగ్గా 52 ఏళ్ల క్రితం పాకిస్థాన్ నడ్డివిరిచి పాక్ నుంచి బంగ్లాదేశ్ కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో మొదలైన స్వాతంత్ర్య పోరు భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. భారత సైన్యం పాక్‌ను ఓడించి, బంగ్లాదేశ్ అవతరణకు కారణమైంది. ఆ విజయానికి గుర్తుగా భారత్ ఏటా డిసెంబర్ 16న 'విజయ్ దివస్' ను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి అజయ్ భట్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

# బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డ సీఎం రేవంత్..



హైదరాబాద్, డిసెంబర్ 16:తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమస్ఫూర్తిని నింపిన అందెశ్రీ కవితని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన విలక్షణ తీర్పు.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్న ఆలోచన విపక్షానికి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సభ్యులు తెలంగాణ ప్రజల్ని నిరాశపరిచారు.. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకే పరిమితమవుతుందని మరోసారి నిరూపించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ వాళ్లు ఇలానే ఉంటే వారిని ఎక్కడికి పంపించాలో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. గడీలు బద్దలుకొట్టి ప్రజావాణికి జనం క్యూ కడుతుంటే బీఆర్ఎస్ నేతలు భరించలేకపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రగతిభవన్‌లోకి ఎవరికీ అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

గత ప్రభుత్వం ప్రగతిభవన్ ముందు గద్దర్ గంటల తరబడి నిరీక్షించినా.. లోనికి అనుమతించలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్ ఇనుపకంచెను బద్దలుకొట్టామన్నారు. ప్రగతిభవన్‌లోకి 4 కోట్ల మందికి అవకాశం కల్పించాం.. తమది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. పదేళ్లలో ఒక్క అమరవీరుడి కుటుంబాన్నైనా ప్రగతిభవన్‌లోకి రానిచ్చారా అని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. నిండు సభలో ప్రజా స్వామ్యం కుని చేశారు. కోమటిరెడ్డి, సంపత్ లాంటి వాళ్ళను బయటకు గెంటివేసిన ప్రభుత్వం మీదని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. నిరసన తెలిపినందుకు సభ్యత్వం రద్దు చేసిన చీకటి రోజు కూడా ఈ సభలోనే జరిగిందని సీఎం రేవంత్ తెలిపారు.

# శాసనభను తప్పుదోవ పట్టించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
## - మండిపడ్డ ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: శాసనభను తప్పుదోవ పట్టించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉం శాసనభను తప్పుదోవ పట్టించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని దని హరీశ్‌రావు పేర్కొన్నారు. తనకేదో కాంగ్రెస్ ప్రభుత్వం పదవి ఇచ్చిందని రేవంత్ రెడ్డి అనడం సరికాదన్నారు హరీశ్‌రావు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రేవంత్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు వివరణ ఇచ్చారు. ఈ సభను తప్పుదోవ పట్టించే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సీఎం మాట్లాడుతూ పోతిరెడ్డి ప్రాజెక్టుపై మా నాయకులే కొట్లాడారు.. రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో ఉన్నటువంటి మంత్రులు మాట్లాడలేదని ఆయన అన్నారు. దాని మీద వీలైతే చర్చ పెట్టండి. సభ రికార్డులు తీసి బయటపెట్టింది. వీడియో ఫుటేజీ కూడా సభలో ఉంటది.. అది కూడా బయటపెట్టండి. అన్ని విషయాలు బయటపెడితే దాని మీద నేను చర్చకు సిద్ధం. ఆ రోజు రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో ఆరుగురు మంత్రులు ఉన్నాం. 14 నెలలకే రాజీనామా చేశాం. ఆరు కారణాలు చెప్పి రాజీనామాలు చేశాం. మొదటి కారణం ఏంటంటే.. అక్రమంగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును పొక్క కొట్టి మా తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను రాయలసీమకు తరలించుకుపోతున్నందుకు నిరసనగా, ఈ కేబినెట్ నుంచి మేం వైదొలగుతున్నాం. తెలంగాణను ముంచి ఆంధ్రాకు నీళు మళ్లించే పులిచింతల ప్రాజెక్టును ఆపకపోవడం వల్ల కేబినెట్‌కు రాజీనామా చేస్తున్నామని చెప్పాం. 610 జీవో అమలు చేయడం వల్ల నిర్లక్ష్యం కారణంగా, మా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు దక్కే విషయంలో మా మాట తప్పుతున్నందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నామని చెప్పాం. నక్సలైట్లతో చర్చల పేరిట ఫేక్ ఎన్‌కౌంటర్లు చేస్తున్నరు అని చెప్పి రాజీనామా చేస్తున్నామని చెప్పాం. ఇలా ఆరు కారణాలు ఇదే సభలో, బయట చెప్పి మంత్రి పదవులకు రాజీనామా చేసిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువస్తున్నాను అని హరీశ్‌రావు వివరణ ఇచ్చారు.

ఇదే సభలో అదే పోడియంలో నేను పద్మారావు గౌడ్ కలిసి పోతిరెడ్డిపాడును ఆపాలని 45 రోజులు నిరసన వ్యక్తం చేశాం. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క పీజేఆర్ మాత్రమే కొట్లాడారు. ఆ రోజు మంత్రులుగా ఉన్న చాలా మంది పెదవులు మూసుకుని ఇక్కడ కూర్చున్నారు. ఆ రోజు మాతో గొంతు కలిపింది పీజేఆర్ మాత్రమే. ఆ పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా మాతోనే ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు.

## వైఎస్ కు అధికారం టి ఆర్ ఎస్ వల్లే - రేవంత్ కు హరీష్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ..

హైదరాబాద్, డిసెంబర్ 16: కాంగ్రెస్ లేకపోతే అసలు కెసిఆర్ ఎక్కడ అంటూ రేవంత్ రెడ్డి నిండు సభలో నిలదీశారు.. పార్టీలో చేర్చుకున్నాం, పదవులిచ్చాం..చివరకు కేంద్రంలో సైతం కెసిర్ కు మంత్రి పదవి ఇచ్చింది కూడా తామేనంటూ రేవంత్ చురకలంటించారు.. పోతిరెడ్డిపాడు పై మాట్లాడింది అప్పటి తమ పార్టీ సభ్యుడు , దివంగత నేత పి జనార్ధనరెడ్డి, అ సమయంలో ప్రభుత్వంలో ఉన్న టిఆర్ ఎస్ సభ్యులు నోరెందుకు మెదపలేదన్నారు..

దీనిపై హరీష్ ఘాటుగా స్పందిస్తూ ఆనాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించిందే టీఆర్ఎస్ పార్టీ అని హరీశ్ రావు గుర్తు చేశారు. వైస్‌కు తమ వల్లే అధికారం వచ్చిందన్నారు అయితే రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డి పాడుకు బొక్క పెట్టారని, దీంతో తామంతాద ఆనాడు బయటకు వచ్చామని, ఆ తర్వాత పులిచింతల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం చేశామని అన్నారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆ రోజు తెలంగాణ కాంగ్రెస్ కు చెందిన ఏ ఒక్కరూ మాట్లాడలేదని.. ఒక్క పీజేఆర్ మాత్రమే మాతో కలిసి గళమెత్తారని హరీశ్ రావు గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆ రోజు టీఆర్ఎస్‌తో కలిసి కాంగ్రెస్ పోటీ చేసిందని.. మా పార్టీ వల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

# పెన్షనర్లు దేశాభివృద్ధిలో భాగం కావాలి !

(17 డిసెంబర్ 'జాతీయ పెన్షనర్ల దినం' సందర్భంగా)

"ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు అందించే నెలసరి పెన్షన్ ఎవరి దయ, భిక్ష, బహుమానం లేదా ఎక్స్‌గ్రేషియా కాదని" సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై వి చంద్రచూడ్ 17 డిసెంబర్ 1983న డి యస్ సతారా కేసు విచారణ సందర్భంగా సంచలనాత్మక తీర్పును ఇచ్చారు. ఉద్యోగిగా వ్యక్తి అందించిన అమూల్య సేవలను గుర్తించి ఇచ్చే గౌరవప్రదమైన ఆర్థిక వెసులుబాటు మాత్రమే నెలసరి పెన్షన్ అని తీర్పులో స్పష్టం చేయబడింది.

పెన్షనర్లకు మైలురాయిగా నిలిచిన ఈ తీర్పును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 17 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా 'జాతీయ పెన్షనర్ల దినం' ఘనంగా పాటించడం ఆనవాయితీగా మారింది.

ఉద్యోగి తన జీవితంలో అతి ముఖ్యమైన వయసు, శక్తియుక్తులు, సమయాన్ని తను పని చేసే సంస్థ ప్రగతికి దారపోసి, సమాజోన్నతికి అనుక్షణం తపించిన నిస్వార్థ సేవకులుగా పెన్షనర్లు వెలకట్టలేని సేవలను అర్పిస్తారు. ఇలాంటి ఆదర్శ మూర్తులకు జీవిత చరమాంకంలో గౌరవం, సంక్షేమం, ఆరోగ్యం, ఆనందం, ఆర్థిక వనరులు కల్పించడం మన కనీస కర్తవ్యమని తెలుసుకుంటూ, వారికి వృద్ధాప్యంలో ఊత కర్రగా నిలబడుతూ సమాజం తన బాధ్యతలను స్వీకరించాలి.

## పెన్షనర్ల వృత్తి నైపుణ్యాలు అపారం:

దేశవ్యాప్తంగా 58 మిలియన్లకు పైగా సీనియర్ సిటిజన్లు వివిధ రకాలైన పెన్షన్లను పొందుతున్నారు. ఉద్యోగి వేతనంలో దాదాపు సగం వరకు పెన్షన్‌గా జీవితకాలం ఇవ్వబడుతున్నది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు పెన్షన్లను భారంగా భావించరాదని, అది వారి బాధ్యతని మరువరాదు. పింఛన్లు పొందుతున్న సీనియర్ సిటిజన్ల అపార కార్యాలయ అనుభవం, వృత్తి నైపుణ్యం, కార్యదక్షతలను దేశాభివృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు వినియోగించుకోవాలి. పెన్షనర్లు స్వచ్ఛంధ సేవకులుగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పెన్షనర్లను జాతి విలువైన మేధో సంపదగా పరిగణించి, సమాజాభివృద్ధిలో భాగం చేయాలి. వయోవృద్ధ పెన్షనర్ల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తమ పౌరులకు వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, పలు వ్యాధిగ్రస్థులకు ఆసరా పింఛన్లు లాంటి పలు రకాల నెలసరి ఆర్థిక చేయూతలను అందిస్తున్నారు.

## పెన్షన్లు పలు రకాలు:

భారతదేశంలో పెన్షన్లు 3 రకాలుగా అమలు అవుతున్నాయి. ఉద్యోగులకు అందించే సాధారణ పెన్షన్, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధారిత పెన్షన్, అసంఘటిత రంగంలో నేషనల్ సోషియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ఆధారిత పెన్షన్లు అందించబడుతున్నాయి. 01 జనవరి 2004 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వేతర రంగ ఉద్యోగులకు కూడా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపియస్) అమలులోకి వచ్చింది.

భారత కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్' పేరుతో ఫిబ్రవరి 2019 నుంచి అసంఘటిత శ్రామికవర్గాలకు నెలసరి రూ: 3,000/-ల పెన్షన్ ఇస్తున్నారు.

ఆరోగ్యం, ప్రయాణాలు, పన్ను రాయితీలు, సంరక్షణ కేంద్రాలు, వినోద విహార ఏర్పాట్లు లాంటి చేయూతలను పెన్షనర్లకు అందించాలి. నిన్నటి ప్రగతి రథానికి ఇంధనంగా పని చేసిన ఉద్యోగులను నేటి ప్రగతి రథచక్రాల కందెనలుగా పెన్షనర్ల సేవలను వినియోగించుకోవాలి. ప్రతి పౌరుడు తన శక్తియుక్తుల ఆధారంగా దేశాభివృద్ధిలో భాగం కావడం వల్ల జాతి ఉన్నతి సులభతరం అవుతుందని మరువరాదు. పెన్షనర్లు పనికిరాని వారు కాదని, అపార వనిమంతులని గుర్తించిన సమాజం సరైన దిశలో ప్రయాణిస్తుందని నమ్మాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# న్యూఢిల్లీలో జరిగిన దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ భాగస్వాముల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:నిన్న న్యూఢిల్లీ లో జరిగిన దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ భాగస్వాముల సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ చరణ్‌జిత్ సింగ్ పాల్గొన్నారు. ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలను సాధించడంలో దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పాత్ర కీలకంగా ఉంటుందని శ్రీ చరణ్‌జిత్ సింగ్ పేర్కొన్నారు.

ప్రజల జీవనోపాధి,గ్రామీణ కుటుంబాల ఆరోగ్యం మరియు పోషకాహార స్థితిపై ప్రభావం చూపిస్తున్న వివిధ అంశాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ "సంగతన్, స్వాస్థ్య, సమృద్ధి" ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూ లోగోను ఆయన ఆవిష్కరించారు.

దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూ ల మధ్య సమన్వయం సాధించాల్సి ఉంటుందని జాతీయ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గ్రామీణ జీవనోపాధి విభాగం సంయుక్త కార్యదర్శి , శ్రీమతి స్మృతి శరణ్ అన్నారు. మహిళల నేతృత్వంలో, మహిళల యాజమాన్యం లో నడుస్తున్న సంస్థలు ఈ అంశంలో కీలకంగా ఉంటాయన్నారు. సంపూర్ణ ప్రభుత్వ విధానంలో అర్హులందరికీ తక్కువ ఖర్చుతో లబ్ది కలిగే విధంగా కార్యక్రమాలు అమలు జరగడానికి భాగస్వాములు ప్రభుత్వానికి సహకారం అందించాలని ఆమె పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాల్లో దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ఒకటి . గ్రామీణ ప్రాంతాల్లో ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలు సాధించడానికి వివిధ సంస్థలతో కలిసి పనిచేయడానికి ఉన్న అవకాశాలను గుర్తించడానికి భాగస్వాముల సమావేశాన్ని మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది.

ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూపై గ్రామీణ ప్రజల్లో అవగాహనను పెంపొందించడం, ఆరోగ్యకరమైన ప్రవర్తనలను ప్రోత్సహించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందించడానికి దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు చేస్తున్న కృషి, సాధించిన విజయాలు పంచుకోవడం లక్ష్యంగా సమావేశం ఏర్పాటయింది. లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడానికి నిర్వహిస్తున్న సంప్రదింపుల శ్రేణిలో సమావేశం మొదటిది, అమలు జరుగుతున్న విధానాలను కొనసాగించి, భాగస్వాముల మధ్య సమన్వయం సాధించి మరింత పటిష్టంగా దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

చహత్తీస్‌గఢ్ రాష్ట్ర మిషన్ డైరెక్టర్, స్టేట్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి పద్మినీ సాహు తమ రాష్ట్రంలో ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలు సాధించడానికి అమలు చేస్తున్న ప్రణాళికను వివరించారు.వివిధ వర్గాల సహకారంతో లక్ష్యాల మేరకు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మిషన్ అమలులో పాల్గొంటున్న ːఓఉఈ, ఖఅఎ ఇండియా, జఔఎఅఇఈ ఆంజ సంస్థల ప్రతినిధులు లక్ష్య సాధన దిశగా అమలు జరుగుతున్న చర్యలను వివరించారు. ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత కింద అమలు జరుగుతున్న కార్యక్రమాలపై చర్చలు జరిగాయి.

దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ అమలులో సమూల మార్పులు అమలు చేసి మరింత సమర్థంగా లక్ష్యాలు సాధించడానికి ఈ సమావేశం కీలకంగా ఉంటుంది. . వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించడం, ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాల సాధన కోసం చర్యలు అమలు చేయడం, గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడం, పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ను అమలు చేస్తోంది.

# ఈఎస్ఐ పథకం కిందకు వచ్చిన 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:'ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' (ఈఎస్ఐసీ) తాత్కాలిక ఉపాధి సమాచారం ప్రకారం, 2023 అక్టోబర్‌లో 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగులు ఈఎస్ఐ పథకంలో చేరారు.

ఆ నెలలో దాదాపు 23,468 కొత్త సంస్థలు నమోదయ్యాయి, ఈఎస్ఐసీ సామాజిక భద్రత గొడుగు కిందకు వచ్చాయి.

2023 అక్టోబర్‌లో, మొత్తం 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగుల్లో, యువతకు ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయని సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. కొత్తగా నమోదైన మొత్తం కార్మికుల్లో, 25 సంవత్సరాల వయస్సు గల యువ ఉద్యోగులు 8.25 లక్షల మంది. మొత్తం ఉద్యోగులలో ఇది 47.76% వాటా.

లింగాల వారీగా విశ్లేషిస్తే, మహిళల నికర నమోదు 3.31 లక్షలు. 2023 అక్టోబర్‌లో మొత్తం 51 మంది లింగమార్పిడి ఉద్యోగులు కూడా ఈఎస్ఐ పథకం కింద పేర్లు నమోదు చేసుకున్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి ప్రయోజనాలు అందించేందుకు ఈఎస్ఐసీ కట్టుబడి ఉందని ఇది వెల్లడిస్తోంది.

సమాచారం ఎప్పటికప్పుడు మారుతుంటుంది కాబట్టి, ఈ ఉద్యోగిత సమాచారాన్ని తాత్కాలికంగా చూడాలి.

# ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో.. స్పాట్‌లో ఇద్దరు మృతి



అమరావతి, డిసెంబర్ 16:డీసీఎం, లారీలు ఢీకొనడంతో ఆరెండు మధ్యన చిక్కుకున్న ఆటో నుజ్జునుజ్జు కాగా.. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల పట్టణ పరిసరాల్లో ఈ ప్రమాదం జరిగింది. రైతు నగరం వెళ్లే దారిలో నూనెపల్లె ఫ్లైఓవర్ దిగగానే ట్రిబుల్ ఆర్ కిచెన్ హోటల్ ఎదురుగా డీసీఎం లారీ ఢీ కొన్నాయి. రెండు భారీ వాహనాల మధ్యలో చిక్కుకున్న ఆటో నుజ్జునుజ్జు కాగా, ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించినట్లు సమాచారం. క్షతగాత్రులు బనగానపల్లె వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంగన్వాడీలతో ప్రభుత్వ చర్చలు విఫలం- సమ్మె యథాతథం



అమరావతి, డిసెంబర్ 16:డిమాండ్ల సాధన కోసం గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో సమ్మె కొనసాగించాలని అంగన్వాడీ కార్యకర్తలు నిర్ణయించారు.వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని తదితర 11 డిమాండ్లతో అంగన్వాడీ కార్యకర్తలు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మె విరమించాలని కోరుతూ వారితో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపింది. మంత్రులు బొత్స సత్యనారాయణ, అధికారుల కమిటీ శుక్రవారం సాయంత్రం మరోమారు చర్చలు జరిపినా ఎలాంటి పురోగతి కనిపించలేదు. వేతనాలు పెంచేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది.చర్చల తర్వాత మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. అంగన్వాడీలు సమ్మె విరమిస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. మొత్తం 11 డిమాండ్లపై చర్చ జరిగిందని, కొన్ని డిమాండ్లను అంగీకరించామని తెలిపారు. ఇంకొన్ని డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకోమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వలేదని మంత్రి పేర్కొన్నారు

# సుస్థిరమైన ప్రగతి పథంలో రాష్ట్ర-నిర్దిష్ట విద్యుత్ శక్తి పరివర్తన లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర స్థాయి విద్యుత్ శక్తి పరివర్తన కమిటీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఇంధన పరివర్తనపై ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ (ాఞాఆ) ఏర్పాటు కోసం వే 2022లో భారత ప్రభుత్వం, విద్యుత్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలను అభ్యర్థించినట్లు కేంద్ర విద్యుత్ మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి తెలియజేశారు. విద్యుత్తు, నూతన మరియు పునరుత్పాదక ఇంధనం, గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, రవాణా, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పర్యావరణం, పీ డబ్ల్యూ డీ మొదలైన శాఖలకు సంబంధించిన కార్యదర్శులతో, రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలలో ఇంధన పరివర్తన చర్యలను నిర్వహించడానికి కమిటీ సభ్యులుగా ఉంటారు.

నవంబర్ 2023 నాటికి, 23 రాష్ట్రాలు/యుటిలు తమ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఇంధన పరివర్తనపై రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీలను ఏర్పాటు చేశాయి. ఇంధన పరివర్తనపై రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలు ఎటువంటి సవాళ్లను నివేదించలేదు.

విద్యుత్ శక్తి పరివర్తన కోసం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ యొక్క పాత్రలు మరియు బాధ్యతలు విస్తృతంగా క్రింది విధంగా ఉంటాయి:

రాష్ట్ర-నిర్దిష్ట విద్యుత్ శక్తి పరివర్తన లక్ష్యాలను సాధించడానికి విధాన మార్గదర్శకత్వం మరియు సిఫార్సులను అందించడం.

సుస్థిరమైన వృద్ధిని ప్రారంభించడానికి వ్యూహాత్మక దిశను అందించడం.

పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు మరియు ఇతర మార్గాల ద్వారా సహకారాన్ని సులభతరం చేయడానికి వాటాదారులకు సమావేశ వేదికగా వ్యవహరించడం.

విద్యుత్ శక్తి పరివర్తనకు సంబంధించిన నైపుణ్యాలు మరియు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి సామర్థ్య పెంపు మరియు పరిశోధనలను కోసం.

స్థానిక సరఫరా గొలుసుల అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా స్వచ్ఛ విద్యుత్ ప్రాజెక్టులతో అనుబంధించబడిన అనుబంధ పరిశ్రమల వృద్ధిని ప్రోత్సహించడం.

విద్యుత్ శక్తి పరివర్తన కార్యక్రమాల పురోగతిని ట్రాక్ చేయడానికి పర్యవేక్షణ మరియు మూల్యాంకన విధానాలను ఏర్పాటు చేయడం.

ఇంధన పరివర్తన కోసం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీలు సజావుగా మరియు ప్రభావవంతమైన పనితీరును ప్రారంభించడానికి, కమిటీకి సంబంధించిన నమూనా నిబంధనలని విద్యుత్ మంత్రిత్వ శాఖ వారి సూచనలు అన్ని రాష్ట్రాలు/యూ టీ లకు అందజేసింది.

డిసెంబర్ 14, 2023న లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానంలో కేంద్ర విద్యుత్ మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె.సింగ్ ఈ సమాచారాన్ని అందించారు.

# మందుగుండు సామగ్రి తయారీలో స్వయం సమృద్ధి:

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:భారత సైన్యానికి 10 సంవత్సరాల పాటు ఎలక్ట్రానిక్ ఫ్యూజ్‌ల సరఫరా కోసం, పుణెలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో (బీఈఎల్) రక్షణ మంత్రిత్వ శాఖ ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందం విలువ రూ.5,336.25 కోట్లు. డిసెంబర్ 15న ఒప్పందం జరిగింది. 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా, 'భారత పరిశ్రమ ద్వారా భారత సైన్యం కోసం మందుగుండు సామగ్రి తయారీ' కింద 10 సంవత్సరాల దీర్ఘకాలిక అవసరాల కోసం ఈ ఒప్పందం కుదిరింది.

దిగుమతులపై ఆధార పడడాన్ని తగ్గించడం, మందుగుండు సామగ్రి తయారీలో స్వయం సమృద్ధిని సాధించడం, కీలక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం, సరఫరా గొలుసు అంతరాయం వల్ల ప్రభావితమైన నిల్వలను తిరిగి సేకరించి మందుగుండు నిల్వలను పెంచుకోవడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

ఎలక్ట్రానిక్ ఫ్యూజ్‌లు మధ్యస్థాయి-భారీ ఫిరంగుల్లో అంతర్భాగంగా ఉంటాయి.

ఉత్తర ప్రాంత సరిహద్దుల వెంబడి ఉన్న ఎత్తైన ప్రాంతాలు సహా ఉద్రిక్త పరిస్థితులు ఉన్న వివిధ రకాల భూభాగాల్లో ఫిరంగుల్లో ఉపయోగించడానికి ఈ ఫ్యూజ్‌లను సేకరిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ ఫ్యూజ్‌లను పుణె కేంద్రంలో, రాబోయే నాగ్‌పూర్ కేంద్రంలో బీఈఎల్ తయారు చేస్తుంది.

ఈ ప్రాజెక్టు ఒకటిన్నర లక్షల పని దినాలకు సమానమైన ఉపాధిని కల్పిస్తుంది.

మందుగుండు సామగ్రి తయారీలో ఉన్న ఎంఎస్ఎంఈలు సహా భారత పరిశ్రమల్లో క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దేశంలో మందుగుండు సామగ్రి తయారీ వ్యవస్థను విస్తృతపరుస్తుంది

# గనుల మంత్రిత్వ శాఖ నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలకు క్రిటికల్ మినరల్స్ ఎక్స్‌ప్లోరేషన్ ప్రాజెక్టులను నేరుగా మంజూరు చేస్తుంది

అమరావతి, డిసెంబర్ 16:కీలకమైన మరియు లోతైన ఖనిజాల అన్వేషణకు ఊతం ఇవ్వడానికి గనుల మంత్రిత్వ శాఖ, క్లిష్టమైన మరియు లోతైన ఖనిజాల కోసం ఎన్ పీఈఏలకు నేరుగా అన్వేషణ ప్రాజెక్టులను మంజూరు చేయడానికి కొత్త పథకాన్ని ప్రారంభించింది. అంతేకాకుండా, మంత్రిత్వ శాఖ ఈ ఎన్ పీఈఏలను గతంలో అనుమతించని ఖనిజ బ్లాకుల కోసం వేలం వేయడానికి కూడా అనుమతించింది.

గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957, ఎంఎండీఆర్ చట్టం, ఎంఎండీఆర్ సవరణ చట్టం, 2021, డబ్ల్యూ.ఈ.ఎఫ్ 28/3/2021 ద్వారా సవరించబడింది. ఇది ప్రాస్పెక్టింగ్ కార్యకలాపాలను చేపట్టే ప్రైవేట్ సంస్థలతో సహా ఎంటిటీలకు తెలియజేయడం వంటి ఇతర విషయాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది.

ఆసక్తిగల ప్రైవేట్ అన్వేషణ ఏజెన్సీలు గనుల మంత్రిత్వ శాఖ యొక్క స్కీమ్‌కు అనుగుణంగా అక్రిడిటేషన్ పొందవలసి ఉంటుంది. అంతేకాకుండా ఆ తర్వాత చట్టంలోని సెక్షన్ 4లోని సబ్-సెక్షన్ (1)కి రెండవ నిబంధన ప్రకారం వారి నోటిఫికేషన్ కోసం మంత్రిత్వ శాఖకు దరఖాస్తు చేయాలి.

మార్చి, 2022 నుండి గనుల మంత్రిత్వ శాఖ 16 ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అన్వేషణ ప్రాజెక్టులను చేపట్టాలని నోటిఫై చేసింది, ఎన్ఎంఈటీ ద్వారా నిధులు సమకూరుతాయి. అప్పటి నుండి, ఎన్ఎంఇటి నిధుల నుండి రూ.15. 88 కోట్లకు ఐదు ఎన్‌పిఇఎలకు 17 ప్రాజెక్టులు మాత్రమే మంజూరు చేయబడ్డాయి. ఇప్పటి వరకు మంజూరైన 17 ప్రాజెక్టుల్లో 11 కీలకమైన ఖనిజాలవే.

ఇటీవల, 17 ఆగస్టు 2023న ఎంఎండీఆర్ చట్టంలో సవరణ ద్వారా, గ్రాఫైట్, నికెల్, పీటీఈ, ఆర్ఈఈ, పొటాష్ మొదలైన 24 ఖనిజాలను గనుల మంత్రిత్వ శాఖ క్రిటికల్ మరియు స్ట్రాటజిక్ ఖనిజాలుగా నోటిఫై చేసింది. దేశంలోని అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఖనిజాల వేలానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడానికి వీలుగా, ఈ ఖనిజాల ఖనిజ రాయితీని మంజూరు చేసే అధికారాన్ని ఈ సవరణ కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఈ కీలకమైన ఖనిజాలు అనివార్యమైనవి కాబట్టి, ఈ కీలకమైన ఖనిజాల కోసం వేలం రాయితీకి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వడం వల్ల వేలం వేగాన్ని మరియు ఖనిజాల ప్రారంభ ఉత్పత్తిని పెంచుతుంది.

2023 సవరణలకు అనుగుణంగా మరియు ఈ ఖనిజాల కోసం దేశంలో అన్వేషణ వేగాన్ని పెంచడానికి, గనుల మంత్రిత్వ శాఖ ఒక పరివర్తన పథకాన్ని నోటిఫై చేసింది, ఇందులో ఎన్ పీఈఏలు మొదటి షెడ్యూల్ మరియు ఏడవ షెడ్యూల్‌లోని పార్ట్ డీలో పేర్కొన్న ఖనిజాల కోసం అన్వేషణ ప్రాజెక్టులను నేరుగా మంజూరు చేస్తాయి. ఎన్ఎంఈటీ నుండి ఎంఎండీఆర్ చట్టం, 1957. ఇంకా, ఈ ఏజెన్సీలు తాము అన్వేషించిన మినరల్ బ్లాక్‌లను వేలంలో వేలం వేయడానికి అనుమతించబడతాయి, ఇందుకు గతంలో అనుమతి ఉండేది కాదు.

గనుల మంత్రిత్వ శాఖలో నేరుగా ప్రాజెక్టులను సమర్పించేందుకు ఎన్‌పీఈఏలను అనుమతించాలన్న నిర్ణయం ప్రాజెక్టుల మంజూరులో జాప్యాన్ని తగ్గించడంతో పాటు ప్రాజెక్టులను వేగంగా అమలు చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఈ అన్వేషణ ఏజెన్సీలు అన్వేషించిన మినరల్ బ్లాక్‌లను వేలం వేయడానికి అనుమతించే నిబంధన అన్వేషణ రంగంలో మైనింగ్‌లో పెద్ద కంపెనీలను ఆకర్షిస్తుంది. ఈ నిబంధన ప్రపంచవ్యాప్తంగా ఉన్న జూనియర్ మైనింగ్ కంపెనీలను భారతదేశానికి వచ్చి ఎన్ఎంఈటీ నిధులతో అన్వేషణ ప్రాజెక్టులను చేపట్టేలా ప్రోత్సహిస్తుంది. మొత్తంమీద, ఈ కొత్త పథకం అంతర్జాతీయ వాటితో సహా అనేక సంస్థలను అన్వేషణ రంగంలోకి తీసుకువస్తుందని మరియు అన్వేషణ రంగంలో కొత్త సాంకేతికతలను తీసుకురావడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.

భారత ప్రధాన మంత్రి "ఆత్మనిర్భర్ భారత్" విజన్‌ను సాకారం చేయడానికి, కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడంలో ఈ పథకం పెద్ద ముందడుగుగా భావిస్తున్నారు.

# పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం

## - ప్రోటోకాల్ వీఐపీలకే మాత్రమే బ్రేక్ దర్శనం

## -సిఫారసు లేఖలు స్వీకరించబడవు

తిరుపతి డిసెంబర్ 16 (ఎక్స్‌ప్రెస్ న్యూస్);శ్రీవారి ఆలయంలో పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. ఈ నెల 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు వైకుంఠ ద్వారాన్ని తెరిచి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పింది.

వైకుంఠ ద్వార దర్శనం విశిష్టత..

వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6 నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ ఆరు నెలలు దక్షిణాయణం. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారు జామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది. ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాల్లో పది రోజుల్లో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది భక్తుల విశ్వాసం.

ప్రోటోకాల్ వీఐపీలకే పరిమితం..

వైకుంఠ ద్వార దర్శనం పది రోజుల్లో ఏ రోజు దర్శనం చేసుకున్నా అన్ని రోజులూ సమానమేనని టీటీడీ పేర్కొంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శనానికి రావాలని కోరింది. తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేసింది. గతంలో మాదిరిగానే ఈ ఏడాది స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు పరిమితంగా మాత్రమే బ్రేక్ దర్శనం ఇస్తుందన్నారు. సిఫారసు లేఖలు స్వీకరించబవని స్పష్టం చేసింది. వీఐపీలు, ఇతర భక్తులు తొలిరోజైన వైకుంఠ ఏకాదశి రోజు మాత్రమే మాత్రమే బ్రేక్ దర్శనం దర్శనం చేసుకోవాలనే తొందరపాటు లేకుండా పది రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించింది.

# కేంద్రమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ అదుర్స్

అమరావతి, డిసెంబర్ 16:మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో శనివారం జరిగే వికసిత భరత్ సంకల్ప యాత్రకు సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి రానున్న నేఅక్కడ కేంద్ర సంక్షేమ పథకాలకు సంబంధించిన 17 స్టాల్స్ సినిమా సెటింగ్స్ కనిపిస్తుంది.

ఎప్పుడూ కూడా ఏ కేంద్ర మంత్రి వచ్చినప్పుడు ఇంతలగా ఖర్చు చేసి ఉండకపోవచ్చు అనీ అధికారులే చెబుతున్నారు. భారీగా జన సమూహాన్ని వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు.

# డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్ తయారీ రంగంలో సహకారంపై భారతదేశం మరియు సౌదీ అరేబియా మధ్య సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:భారత్‌లోని ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు సౌదీ అరేబియా కమ్యూనికేషన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖల మధ్య డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్ తయారీ రంగంలో సహకారంపై 2023 ఆగస్టు 18న సంతకం చేసిన సహకార ఒప్పందం గురించి గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలికి తెలియజేయబడింది. డిజిటలైజేషన్, ఎలక్ట్రానిక్ తయారీ రంగం, ఇ-పాలన, స్మార్ట్ మౌలిక సదుపాయాలు, ఇ-వైద్య ఆరోగ్యం మరియు ఇ-విద్య రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడం, డిజిటల్ ఆవిష్కరణలలో పరిశోధనలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్సహించడం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎసీ), రోబోట్లు, క్లౌడ్ కంప్యూటింగ్ మరియు బ్లాక్‌చెయిన్ మొదలైన అంశాలలో సహకారాన్ని సహకార ఒప్పందం ఉద్దేశించింది. ఈ సహకార ఒప్పందం డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్ తయారీ రంగంలో సహకారం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది మరియు భారతదేశం మరియు సౌదీ అరేబియా మధ్య భాగస్వామ్యాన్ని ఏర్పరుస్తుంది.

డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్స్ తయారీలో ఇ-టీచింగ్, ఇ-లెర్నింగ్ మరియు ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ల ద్వారా వినూత్న శిక్షణ మరియు అభివృద్ధి మార్గాలను ప్రోత్సహించడం మరియు సామర్థ్య పెంపుదల మరియు అత్యంత నైపుణ్యం కలిగిన ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ నిపుణులకు ప్రాప్యత కోసం ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, ఎస్ ఎం ఈ లకు మద్దతు, వ్యాపార యాక్సిలరేటర్లు, వెంచర్ క్యాపిటల్ మరియు టెక్నాలజీ స్టార్టప్‌ల ఇంక్యుబేటర్లపై సమాచారాన్ని పంచుకోవడం ద్వారా స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడం సహకార ఒప్పందం లక్ష్యం. ఇది ఇరుదేశాలకు పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలలో అంతర్భాగమైన డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్ తయారీ రంగంలో సహకారాన్ని సహకార కార్యకలాపాలు ఈ సహకార ఒప్పందం ప్రోత్సహిస్తుంది.

# డిజిటల్ సొల్యూషన్స్‌ను పంచుకునే రంగంలో సహకారంపై భారతదేశం మరియు టాంజానియా మధ్య సంతకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:రిపబ్లిక్ ఆఫ్ ఇండియా ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాకు చెందిన ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మధ్య 2023 అక్టోబర్ 09న సంతకం చేసిన అవగాహన ఒప్పందాన్ని గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం డిజిటల్ పరివర్తన కోసం పాపులేషన్ స్కేల్‌లో అమలు చేయబడిన విజయవంతమైన డిజిటల్ సొల్యూషన్‌లను పంచుకునే రంగంలో సహకారానికి సంబంధించినది.

రెండు దేశాల డిజిటల్ పరివర్తన చొరవను అమలు చేయడంలో సన్నిహిత సహకారం మరియు అనుభవాల మార్పిడి, డిజిటల్ టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించాలని ఎమ్ఓయు ఉద్దేశించింది.

డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ) రంగంలో జీ2జీ మరియు బి2బి ద్వైపాక్షిక సహకారం రెండూ మెరుగువరచబడతాయి. ఈ అవగాహన ఒప్పందానికి సంబంధించిన కార్యకలాపాలు వారి పరిపాలన యొక్క సాధారణ నిర్వహణ కేటాయింపుల ద్వారా నిధులు సమకూరుస్తాయి.

ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలకు దారితీసే మెరుగైన సహకారానికి ఈ ఎమ్ఒయు ఉపయోగపడుతుంది.

ఐసీటీ డొమైన్‌లో ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక సహకారాన్ని పెంపొందించడం కోసం ఎంఇఐటివై పలు దేశాలు మరియు ఏజెన్సీలతో సహకరిస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఇఐటివై ఐసీటీ డొమైన్‌లో సహకారాన్ని మరియు సమాచార మార్పిడిని ప్రోత్సహించడానికి వివిధ దేశాలకు చెందిన సంస్థలు/ఏజెన్సీలతో అవగాహన ఒప్పందాలు/ఎంఒసీలు/ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇది డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా మొదలైన భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలకు అనుగుణంగా దేశాన్ని డిజిటల్ సాధికారత కలిగిన సమాజంగా మరియు విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి సహకరిస్తుంది. నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో వ్యాపార అవకాశాలను అన్వేషించడం, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం మరియు డిజిటల్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం అవసరం.

గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ) అమలులో భారతదేశం తన నాయకత్వాన్ని ప్రదర్శిస్తోంది. కొవిడ్ మహమ్మారి సమయంలో కూడా ప్రజలకు సేవలను విజయవంతంగా అందించింది. ఫలితంగా అనేక దేశాలు భారతదేశ అనుభవాల నుండి నేర్చుకోవడానికి భారతదేశంతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నాయి.

ఇండియా స్టాక్ సొల్యూషన్స్ అనేది పబ్లిక్ సర్వీసెస్ యాక్సెస్ ఉ డెలివరీని అందించడానికి జనాభా స్థాయిలో భారతదేశం అభివృద్ధి చేసిన మరియు అమలు చేసిన డిపిలు. ఇది అర్థవంతమైన కనెక్టివిటీని అందించడం, డిజిటల్ చేరికను ప్రోత్సహించడం మరియు ప్రజా సేవలకు అవాంతరాలు లేని యాక్సెస్‌ను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇవి ఓపెన్ టెక్నాలజీలపై నిర్మించబడ్డాయి, పరస్పరం పనిచేయగలవు మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే పరిశ్రమ మరియు సమాజ భాగస్వామ్యాన్ని ఉపయోగించుకునేలా రూపొందించబడ్డాయి. అలాగే డీపీఐని నిర్మించడంలో ప్రతి దేశానికి ప్రత్యేక అవసరాలు మరియు సవాళ్లు ఉంటాయి. అయినప్పటికీ ప్రాథమిక కార్యాచరణ సారూప్యంగా ఉంటుంది ఇది ప్రపంచ సహకారాన్ని అనుమతిస్తుంది.

# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందాన్ని ఆమోదించిన కేంద్ర మంత్రివర్గం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆవిష్కరణ హ్యాండ్‌షేక్ ద్వారా ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను మెరుగుపరచడానికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందానికి (ఎంఓయూ) ఆమోదం తెలిపింది.

మార్చి 8-10 తేదీల మధ్య యూఎస్ వాణిజ్య కార్యదర్శి గినా రైమోండో పర్యటన సందర్భంగా భారత్-యు.ఎస్ మధ్య 5వ వాణిజ్య సంభాషణ మార్చి 10, 2023న జరిగింది. ఈ సమావేశంలో కమర్షియల్ డైలాగ్ సరఫరా గొలుసు స్థితిస్థాపకత, వాతావరణం మరియు క్లీన్ టెక్నాలజీ సహకారం, సమగ్ర డిజిటల్ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం మరియు ఎస్ఎంఈలు మరియు స్టార్ట్-అప్‌ల కోసం పోస్ట్-పాండమిక్ ఆర్థిక పునరుద్ధరణను సులభతరం చేయడంపై వ్యూహాత్మక దృష్టితో నిర్వహించబడింది. ఇది కమర్షియల్ డైలాగ్ కింద టాలెంట్, ఇన్నోవేషన్ మరియు ఇన్‌క్లూజివ్ గ్రోత్ (టిఐఐజీ)పై కొత్త వర్కింగ్ గ్రూప్‌ను ప్రారంభించింది. ఈ వర్కింగ్ గ్రూప్ ఐసీఈటీ లక్ష్యాల కోసం పని చేస్తున్న స్టార్ట్-అప్‌ల ప్రయత్నాలకు ప్రత్యేకించి సహకారానికి నిర్దిష్ట నియంత్రణ అడ్డంకులను గుర్తించడంలో మరియు ఉమ్మడి కార్యకలాపాల కోసం నిర్దిష్ట ఆలోచనల ద్వారా స్టార్ట్-అప్‌లపై దృష్టి సారిస్తుంది. తద్వారా మన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థల మధ్య ఎక్కువ కనెక్టివిటీని పెంపొందించడంలో కూడా మద్దతు ఇస్తుందని గుర్తించబడింది.

జూన్ 2023లో ప్రెసిడెంట్ బిడెన్ మరియు ప్రధాని మోదీ విడుదల చేసిన సంయుక్త ప్రకటన రెండు వైపుల డైనమిక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలను అనుసంధానించే సహకారానికి నిర్దిష్ట నియంత్రణ అడ్డంకులను పరిష్కరించే మరియు ఆవిష్కరణ మరియు ఉద్యోగ వృద్ధిని ప్రోత్సహించే “ఇన్నోవేషన్ హ్యాండ్‌షేక్” ఏర్పాటుకు కేంద్రీకృత ప్రయత్నాలను స్వాగతించింది. క్లిష్టమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో (సీఈటీ) ఇన్నోవేషన్ హ్యాండ్‌షేక్ కింద సహకారాన్ని లాంఛనప్రాయంగా చేయడానికి మరియు మార్గదర్శకాన్ని అమలు చేయడానికి 14 నవంబర్ 2023న యూఎస్ఏలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఇన్నోవేషన్ హ్యాండ్‌షేక్‌పై భారత్ మరియు యూఎస్ మధ్య జీ2జీ అవగాహన ఒప్పందం కుదిరింది.

ఈ సహకారం పరిధిలో భారత్-యూఎస్ ఇన్నోవేషన్ హ్యాండ్‌షేక్ ఈవెంట్‌లు, హ్యాకథాన్ మరియు “ఓపెన్ ఇన్నోవేషన్” ప్రోగ్రామ్‌లతో సహా ప్రైవేట్ సెక్టార్‌తో రౌండ్ టేబుల్‌లు, సమాచార భాగస్వామ్యం మరియు ఇతర కార్యకలాపాలు ఉంటాయి. 2024 ప్రారంభంలో భారతదేశం మరియు యునైటెడ్ స్టేట్స్‌లో జరగనున్న రెండు భవిష్యత్ ఇన్నోవేషన్ హ్యాండ్‌షేక్ ఈవెంట్‌లకు ఎంఓయు పునాది వేసింది. ఇందులో యుఎస్ మరియు భారతీయ స్టార్టప్ కంపెనీలు తమ వినూత్న ఆలోచనలు మరియు ఉత్పత్తులను మార్కెట్‌కి తీసుకెళ్లడంలో సహాయపడే లక్ష్యంతో పెట్టుబడి ఫోరమ్ మరియు “హ్యాకథాన్” ఉన్నాయి “సిలికాన్ వ్యాలీలో యు.ఎస్ మరియు భారతీయ స్టార్టప్‌లు ప్రపంచ ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవటానికి సహాయపడే ఆలోచనలు మరియు సాంకేతికతలను పిచ్ చేస్తాయి.

ఈ ఎమ్ఒయు హైటెక్ రంగంలో వాణిజ్య అవకాశాలను గణనీయంగా బలోపేతం చేయడానికి దోహదం చేస్తుంది.

# తిరుపతి విమానాశ్రయంలోని శ్రీవాణి దర్శన టికెట్ కౌంటర్ మార్పు




తిరుమల డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : దేశ విదేశాల నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే విమాన ప్రయాణికుల సౌకర్యార్థం శ్రీవాణి దర్శన టికెట్ కౌంటర్‌ను మార్పు చేశామని టీటీడీ అధికారులు వెల్లడించారు. తిరుపతి విమానాశ్రయంలో ప్రతి రోజు 100 ఆఫ్‌లైన్ శ్రీవాణి టికెట్లను టీటీడీ జారీ చేస్తున్న విషయం తెలిసిందే. విమానాశ్రయంలో శ్రీవాణి టికెట్ల జారీకి అనుమతి లేని కారణంగా శనివారం నుంచి విమానాశ్రయంకు బదులుగా తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో ఆఫ్‌లైన్ టికెట్లను జారీ చేయడం ప్రారంభించామని వివరించారు. ప్రతి రోజు 100 టికెట్లను బోర్డింగ్ పాస్ సమర్పించిన భక్తులకు యధావిధిగా శ్రీవాణి దర్శన ఆఫ్‌లైన్ టికెట్లను అందజేస్తామన్నారు. భక్తులు విమానాశ్రయంలో శ్రీవాణి దర్శన టికెట్ కౌంటర్ మార్పును గమనించాలని కోరారు.

# మాజీ సైనికుల కోసం ఉద్యోగ మేళా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్ (డీజీఆర్), ఈ ఏడాది నవంబర్ 23న గురుగావ్‌లోని దుండహేరా మిలిటరీ స్టేషన్‌లో ఉద్యోగ మేళా నిర్వహించింది. మాజీ సైనికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం ఈ ఉద్యోగ మేళా లక్ష్యం. ఇందులో 33 సంస్థలు పాల్గొన్నాయి, 1,326 మాజీ సైనికులకు ఉద్యోగావకాశాలు కల్పించాయి.

వివిధ ఉద్యోగాల కోసం, సంస్థల ఎంపిక ప్రక్రియ ప్రకారం తదుపరి ముఖాముఖి ఉ ధ్రువపత్రాల పరిశీలన కోసం 1,139 మంది మాజీ సైనికులను ఎంపిక చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వ్యాప్తంగా మరో ఏడు డీజీఆర్ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తారు. చండీగఢ్, విశాఖపట్నం, అల్వార్, పుణె, ముంబై, ఇండోర్, లఖ్‌నవూలో ఇవి జరుగుతాయి.

రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

# సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించే ప్రతిపాదనకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈరోజు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

సూరత్ విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం వల్ల సూరత్ కు వచ్చే అంతర్జాతీయ ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుంది. వజ్రాలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతి-దిగుమతి కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. ఈ వ్యూహాత్మక చర్య వల్ల ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుంది. వాగ్దానం చేస్తుంది, అంతర్జాతీయ విమానయాన రంగంలో సూరత్ గుర్తింపు పొందుతుంది. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టుపక్కల ప్రాంతాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి.

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా సూరత్ గుర్తింపు పొందింది. పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి సాధించడానికి అవసరమైన వనరులు సూరత్ లో ఉన్నాయి. సూరత్ విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం వల్ల ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, దౌత్య సంబంధాలను పెంపొందించడానికి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. సూరత్ విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం వల్ల ప్రయాణికుల సంఖ్య, సరుకుల పెరిగి ప్రాంతీయం అభివృద్ధికి దోహదపడుతుంది.


# విశాఖ టూ బ్యాంకాక్.. ఇక నుంచి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీస్

అమరావతి, డిసెంబర్ 16:ఆంధ్రప్రదేశ్ నుంచి బ్యాంకాక్ వెళ్లే వారికి శుభవార్త. థాయ్‌లాండ్‌కు చెందిన విమానయాన సంస్థ థాయ్ ఎయిర్‌ఏషియా విశాఖపట్నం నుంచి బ్యాంకాక్‌కు డైరెక్ట్ అంతర్జాతీయ విమాన సర్వీసును ప్రారంభిస్తోంది. విశాఖ నుంచి బ్యాంకాక్‌కి ఫ్లైట్ సర్వీస్‌లను ప్రారంభిస్తున్నట్లు థాయ్ ఎయిర్ ఏషియా తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి ఈ డైరెక్ట్ సర్వీస్‌లు ఉండబోతున్నట్లు పేర్కొంది. వారంలో మూడు రోజుల పాటు ఈ సర్వీసులు నడపనున్నట్లు తెలిపింది. ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో డైరెక్ట్ ఫ్లైట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం విశాఖ నుంచి బ్యాంకాక్‌కు నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీస్‌లు లేవు. కనెక్టింగ్ ఫ్లైట్స్ ద్వారా ప్రయాణించాల్సి ఉంది. ఇప్పుడు డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తుండటంతో ఇక్కడి నుంచి ప్రయాణించే అంతర్జాతీయ ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చలి మంటలు దుప్పటికి అంటుకోవడంతో ఓ వృద్ధుడు సజీవదహనం

విజయనగరం డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): : తెలుగు రాష్ట్రాలను చలి గజగజ వణికిస్తోంది. ఈ చలి నుంచి తట్టుకునేందుకు వృద్ధులు చలి మంటలను కాచుకుంటున్నారు. చలి మంటలు దుప్పటికి అంటుకోవడంతో ఓ వృద్ధుడు సజీవదహనం అయ్యాడు. ఈ ఘటన విజయనగరం జిల్లా వేపాడ మండలంలోని బొద్దాం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బొద్దాం గ్రామంలో చలి విపరీతంగా ఉండటంతో, తట్టుకునేందుకు ఓ వృద్ధుడు పశువుల పాకలో చలి మంటలు పెట్టుకున్నాడు. పాకలో నిద్రిస్తున్న తిమ్మ నాగమయ్య(75) అనే వృద్ధుడి దుప్పటికి మంటలు అంటుకున్నాయి. దీంతో ఆయన సజీవదహనం అయ్యాడు. అనారోగ్యంతో మంచం పట్టిన ఆయన.. చలి కాచుకునేందుకు పెట్టిన మంటలు దుప్పటికి అంటుకోవడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య సన్యాసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వైకాపాలో చేరిన పలమనేరు తేదేపా నేత సుభాష్ చంద్రబోస్



అమరావతి, డిసెంబర్ 16:చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఆర్.వి.సుభాష్ చంద్రబోస్ ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో పలమనేరు నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుభాష్ చంద్రబోస్ పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన అమరనాథ్ రెడ్డి 2017 లో తెలుగుదేశం పార్టీలో చేరి మంత్రి పదవి పొందారు.

ఆ సందర్భంగా సుభాష్ చంద్రబోస్‌ను బుజ్జగించిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఎంఎల్సి పదవి ఇస్తానని చెప్పి రాష్ట్ర పార్టీ కార్యవర్గ పదవితో సరిపెట్టారు. ఆ తరువాత 2019 లో అమరనాథ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసినా పార్టీ తగిన విధంగా గుర్తించలేదు. ఇటీవల పలమనేరులో తన వర్గీయులతో సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీ తో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నట్టు ప్రకటించారు. ఈరోజు సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో సుభాష్ చంద్రబోస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తదితరులు పాల్గొన్నారు

# తీవ్రవాదులకు సహకరిస్తున్న దేశాలపై చర్యలు తీసుకోవాలి

## -యూఎన్‌లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్




ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సీమాంతర ఉగ్రవాదం, హింస కారణంగా ఎంతో నష్టపోయామని ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ అన్నారు. తీవ్రవాదులకు కొన్ని దేశాలు సహకారం అందిస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలంటూ చైనా, పాక్ పేర్లను ప్రస్తావించకుండానే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రవాద గ్రూప్‌లు సరిహద్దుల గుండా అక్రమంగా ఆయుధాలను తరలిస్తున్నాయని.. ఇందులో డ్రోన్లు సైతం ఉన్నాయన్నారు. టెర్రరిస్టు గ్రూప్‌ల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను బట్టి వారికి ఎవరు సహాయం అందిస్తున్నారనే విషయం స్పష్టమవుతోందన్నారు. ఏ దేశం సహాయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలను సేకరించలేరన్నారు. కొన్ని దేశాలు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూనే ఉన్నాయన్నారు. నేరాలకు పాల్పడడమే కాకుండా.. కరెన్సీని నకిలీ చేయడం, చెలామణి చేయడం, ఆయుధాలు, మాదకద్రవ్యాలు, సరిహద్దు ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఇతర మార్గాలను సరఫరా చేయడం వంటి మార్గాల ద్వారా హాని కలిగిస్తున్నారన్నారు. తీవ్రవాద గ్రూపులు, వారికి మద్దతిచ్చే వారిపై ఐక్యరాజ్యసమితి ఏ మాత్రం సహనం చూపించొద్దని ఆమె కోరారు. ఉగ్రవాదులు హింసను కొనసాగించేందుకు ఆయుధాలను అందించడం ద్వారానే అతిపెద్ద సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. కౌన్సిల్ తీవ్రవాద అంశాల పట్ల, వారికి మద్దతిచ్చే వారి పట్ల ఏమాత్రం సహనం చూపకపోవడం చాలా ముఖ్యమన్నారు. సరిహద్దు ఉగ్రవాదం, అక్రమ ఆయుధాలను ఉపయోగించి ఉగ్రవాద గ్రూపులు చేస్తున్న హింసతో భారతదేశం ఇబ్బంది పడుతుందన్నారు. ఉగ్రవాదులకు చిన్నపాటి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి అందించడం వల్ల కలిగే నష్టాలను భారత్‌కు తెలుసునన్నారు. ఉగ్రవాదుల ఏరివేతలో పెరుగుతున్న ఆయుధాలు చూస్తుంటే ఏ దేశం సహాయం లేకుండా వాళ్లు విజృంభించలేరని అర్థమవుతోంది. డైవర్షన్ పాయింట్లు, ట్రాఫికింగ్ మార్గాలను గుర్తించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని నొక్కి చెప్పారు.

# ఈ ‘కాడాబామ్ హైడర్’ షెపర్డ్ మహా కాస్ట్లీ గురు



హైదరాబాద్, డిసెంబర్ 16:భాగ్యనగరంలో అత్యంత ఖరీదైన కాకాసియన్ షెపర్డ్ హాల్ చల్ చేసింది.. మియాపూర్‌లోని విశ్వ పెట్ క్లినిక్‌కు ఆరోగ్య పరీక్షల కోసం శునకాన్ని తీసుకువచ్చారు. బెంగళూరుకు చెందిన ఇండియన్ డాగ్ బ్రీడర్ అసోసియేషన్ అధ్యక్షుడు, నటుడు సతీశ్ ఇటీవల కాకాసియన్ షెపర్డ్ జాతికి చెందిన శునకాన్ని కొనుగోలు చేశారు.. దీని ఖరీదు ఏకంగా రూ.20కోట్లు ..

ఆ శునకానికి కాడాబామ్ హైడర్ అనే పేరు కూడా పెట్టారు. ఈ శునకం సినిమాల్లో నటిస్తోందని.. అంతర్జాతీయ స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 32 పతకాలు సాధించిందని యజమాని సతీశ్ చెప్పారు. హైదరాబాద్‌లో జరిగే డాగ్ షో కోసం శునకాన్ని హైదరాబాద్ తీసుకొచ్చారు. కాడాబామ్ హైడర్ మియాపూర్‌కు వస్తుందని తెలియడంతో దాన్ని చూసేందుకు స్థానికులంతా ఎగబడ్డారు. దానితో ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు.

శునకాలను ఎంతో ఇష్టపడే సతీశ్ గతంలోనూ పలు జాతుల కుక్కలను రూ.కోట్లు పెట్టి కొనుగోలు చేశారు. ఆయన దగ్గర ఇప్పటికే రూ.10కోట్ల టిబెటన్ మస్తిఫ్, రూ.8కోట్ల అలస్కన్ మాలామ్యూట్, రూ.కోటి విలువ గల కొరియన్ డోసా మస్తిఫ్ జాతి శునకాలు ఉన్నాయి..

# అమ్మ కావాలి.. జైలు ముందు చిన్నారి రోధన..




అమరావతి, డిసెంబర్ 16:ఓ చోరీ కేసులో పట్టుబడిన ఓ మహిళను పోలీసులు కారాగారానికి తరలించగా.. తల్లి కోసం కూతురు పడుతున్న వేదన ఇంత అంతా కాదు.. కర్నూలు నగర పాతబస్తీకి చెందిన ఒక మహిళ చోరీ కేసులో పట్టుబడి కర్నూలు నగరంలోని మహిళా సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంది.

అయితే ఆమె ఏడేళ్ల కుమార్తె మాత్రం తన తల్లి కోసం మహిళా సబ్ జైలు బయట ఏడుస్తూ? పడుతున్న వేదనను చూస్తే మనసున్న వారికి గుండె కరగక మానదు. ఇది గమనించిన జైలు సిబ్బంది తమ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పాపకు ఆమె తల్లిని ఒకసారి చూపించారు. ఆ తల్లి కూడా తన కూతురిని లోపలికి తీసుకెళ్లింది. అనంతరం జైలు అధికారులు వారి బంధువులను పిలిపించి పాపను ఇంటికి పంపడం విశేషం.

కొత్త శీర్షిక

## ఈ వారం కొత్త కథ

త్వరలో నేటి నిజం దిన పత్రికలో
**‘ఈ వారం కొత్త కథ’** శీర్షిక
ప్రారంభిస్తున్నాము.
మీ కథలు యూని కోడ్ ఫాంటులో గాని,
డిటిపి చేసి ఓపెన్, ఫైలుతో పాటు
పిడిఎఫ్ ఫైల్ గాని పంపండి.

ప్రచురించిన కథకు విశాల సాహితి
**300 రూపాయలు** పారితోషికం.
బహుమతిగా అందజేస్తుంది.

ఈ శీర్షిక నిర్వహించుటకు
సుప్రసిద్ధ సీనియర్ రచయిత
**బి. ఎస్.రాములు**గారు అంగీకరించారు.
-సంపాదకులు

‘నేటినిజం’ దినపత్రిక, మాతృశ్రీ నిలయం
ఎస్.ఆర్.టి.169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020

# పిఎస్‌జిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్




చౌటుప్పల్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): పాలకు శివయ్య గౌడ్ స్మార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని స్థానిక ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల గాంధీ పార్క్ లో క్విజ్ వ్యాసరచన, చిత్రలేఖనం, వంటి వాటిలో పోటీలను కళాశాల విద్యార్థులకు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విద్యార్థులకు నార్కట్పల్లి హెల్త్ సూపర్వైజర్ బడుగు శ్రీరాములు చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ కాంపిటీషన్ కార్యక్రమాలలో పాల్గొంటే ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఒకేషనల్ కోర్సులలో తొందరగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తక్కువ సమయంలో విద్యార్థులు తమ భవిష్యత్తు కు పొందువరచుకోవచ్చునని సూచించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ పాలకూరల మురళి మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని, దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు ధనలక్ష్మి ప్రిన్సిపల్ సీనియర్ శ్రీనివాస్ కళాశాల బృందం బి. పూజ, యువరాజు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

**-బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్**




న్యూఢిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శ రాష్ట్రాముగా తీర్చిదిద్దుట కార్యచరణ లో భాగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ప్రముఖ నాయకులు, ఎంపీలకు వినతి పత్రాలు సమర్పించినట్లు బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ముప్పరపు వెంకయ్య నాయుడు, , జగత్ ప్రకాష్ నడ్డా, అనుప్రియ పాటిల్ , ఎస్.పి.సింగ్ బగల్ మరియు లోక్ సభ, రాజ్యసభ ప్రముఖ నాయకుల స్వాతంత్ర సమరయోధుల ఆశయాల ను తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేర్చుటకు విజ్ఞప్తి పత్రాలను ఇచ్చినట్లు కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# అరేబియా సముద్రంలో హైజాకింగ్ ఘటనపై స్పందించిన ఇండియన్ నేవీ మిషన్ మోహరించిన ప్లాట్‌ఫారమ్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:మాల్టా ఫ్లాగ్డ్ వెస్సెల్ ఓఎ రుయెన్‌ను హైజాక్ చేయడంతో అరేబియా సముద్రంలో జరిగిన సముద్ర సంఘటనపై భారత నావికాదళం యొక్క మిషన్ మోహరించిన ప్లాట్‌ఫారమ్‌లు వేగంగా స్పందించాయి. 18 మంది సిబ్బంది తో ఉన్న ఓడ, పోర్టల్, 14 డిసెంబర్ 23న మేడే సందేశాన్ని పంపింది, ఇది సుమారు ఆరుగురు తెలియని సిబ్బంది బోర్డింగ్‌ని సూచిస్తుంది.

అభివృద్ధి చెందుతున్న పరిస్థితికి వేగంగా ప్రతిస్పందిస్తూ, భారత నావికాదళం తన నౌకాదళ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆ ప్రాంతం లోని నిఘాను మరియు ఓఎ రుయెన్‌ను గుర్తించడానికి ఒ సహాయం చేయడా నికి గల్ఫ్ అడెన్‌లోని యాంటీ పైరసీ పెట్రోలింగ్‌పై దాని యుద్ధనౌకను మళ్లించింది. విమానం 15 డిసెంబర్ 23 తెల్లవారుజామున హైజాక్ చేయబడిన నౌకను అధిగమించింది మరియు ఇప్పుడు సోమాలియా తీరం వైపు వెళుతున్న ఓడ యొక్క కదలికను ఐఎన్ విమానం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

పైరసీ నిరోధక గస్తీ కోసం గల్ఫ్ ఆఫ్ అడెన్‌లో మోహరించిన భారత నావికాదళం యొక్క యుద్ధనౌక, 16 డిసెంబర్ 23 తెల్లవారుజామున ఎంవి రుయెన్‌ను కూడా అడ్డగించింది.

ఈ ప్రాంతంలోని ఇతర ఏజెన్సీలు /ఎంఎన్ఎఫ్ సమన్వయంతో మొత్తం పరిస్థితి నిశితంగా పరిశీలించబడుతోంది. భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి మరియు అంతర్జాతీయ భాగస్వాములు మరియు స్నేహపూర్వక విదేశీ దేశాలతో పాటు మర్చంట్ షిప్పింగ్ యొక్క భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.

# గిరిజన విశ్వ విద్యాలయ భూములను పరిశీలించిన అధికారులు



ములుగు , డిసెంబర్ 16: దేశంలోనే ప్రతిష్టాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని శనివారం అధికారులు పరిశీలించారు. హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి వచ్చిన రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, బి.జె.రావు, ఉప కులపతి అభిషేక్ కుమార్ కు ఐటీడీ ఏపీవో అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం పక్కన కేటాయించిన ప్రభుత్వ భూమిని చూపించి వివరాలు అందజేశారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఛాంబర్‌లో సమావేశమై యూనివర్సిటీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం జాకారంలోని వైటీసీ భవనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కల్యాణ్ రెడ్డి, డీటీడీఓ దేశీరామ్, తహసీల్దార్ విజయభాస్కర్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో కరోనా న్యూ వేరియంట్.. భారీ సంఖ్యలో కొత్త కేసులు

తిరువనంతపురం: కేరళలో కరోనా న్యూ వేరియంట్ కలకలం రేపుతున్నది. గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో ఏజె.1 (జేఎన్.1) వేరియంట్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. దాంతో దేశంలో నమోదయ్యే మొత్తం రోజువారీ కరోనా కేసుల్లో కేరళలో అత్యధికంగా ఉ ంటున్నాయి. కేరళలో నవంబర్ నెల మొత్తం 470 కరోనా కేసులు నమోదు కాగా.. డిసెంబర్ నెల తొలి పది రోజుల్లోనే 825 మంది కరోనా బారినపడ్డారు. దాంతో ఆ రాష్ట్రంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1104కు పెరిగింది.

కొత్త వేరియంట్ కారణంగా కేరళలో కరోనా కేసులు పెరగడం దేశంలో కొత్త కరోనా కేసుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. దాంతో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు గడిచిన 24 గంటల్లో దేశంలో 312 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మే 31 తర్వాత దేశంలో ఇంత భారీ సంఖ్యలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. గత 24 గంటల్లో మొత్తం 17,605 మందికి పరీక్షలు నిర్వహించగా 312 మందికి పాజిటివ్‌గా తేలింది. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1296కు చేరింది.

కాగా, దేశంలో ఇప్పటివరకు నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య నాలుగున్నర కోట్లు దాటింది. అందులో 98 శాతం మంది కరోనా బారి నుంచి కోలుకున్నారు. మొత్తం 5,33,310 మంది కరోనా సోకి ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే దేశంలో ఇప్పటివరకు పంపిణీ అయిన మొత్తం కరోనా టీకాల సంఖ్య 220.67 కోట్లకు చేరుకున్నది.

## ఈనెల 19న శ్రీవారి బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుపతి, డిసెంబర్ 16:టీటీడీ ఈనెల 19న బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. తిరుమల శ్రీవారి ఆలయం లో ఈనెల 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పురస్కరించుకొని ఈ నెల 19న కోయిల్ అల్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు.

ఉత్సవాల్లో భాగంగా ఆ రోజు వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. కాగా, గడిచిన 24 గంట్లో తిరుమల శ్రీవారి దర్శనం కోసం 10 కంపార్టు మెంట్లలో భక్తులు వేచివున్నారు. ఇక ఈ తరుణంలోనే.. టోకేన్ లేని భక్తులకు సర్వదర్శనానికి 06 గంటల సమయం పడుతోంది. ఇక నిన్న ఒక్క రోజే తిరుమల శ్రీవారిని 71, 037 మంది భక్తులు దర్శించుకున్నారు. కాగా.. నిన్న ఒక్క రోజే తిరుమల శ్రీవారికి 25635 మంది భక్తులు?.తలనీలాలు సమర్పించారు. గడిచిన 24 గంట్లో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.89 కోట్లుగా నమోదు అయింది.

## లాడ్జిలో మహిళను చంపి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

అమరావతి, డిసెంబర్ 16:: కర్నూలు జిల్లా ఉడ్‌లాండ్ లాడ్జిలో ఇద్దరు మృతి చెందడం కలకలం సృష్టిస్తుంది. లాడ్జి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. చనిపోయిన వారిని నందికొట్కూర్‌కు చెందిన విజయ్(32), రుక్సానా(38) గా గుర్తించారు. రుక్సానాను హత్యచేసిన అనంతరం విజయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

రుక్సానా(38) కు ముగ్గురు పిల్లలున్నారు. విజయ్ ఆత్మహత్య అనంతరం రుక్సానా పిల్లలకు ఫోన్‌చేసి సమాచారం అందించాడని పోలీసులు తెలిపారు. వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధముందని, దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యాలకు కారణం నిరుద్యోగం : రాహుల్ గాంధీ

ఢిల్లీలోని భారత పార్లమెంట్‌లో భారీ భద్రతాలోపం బయటపడిన విషయం తెలిసిందే. బుధవారం శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జీరో అవర్‌లో ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ లోకి ప్రవేశించి హంగామా సృష్టించారు. కలర్ స్మోక్ వదిలి ఎంపీలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పార్లమెంట్ ఆవరణలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ నేపథ్యంలో భద్రతా ఉల్లంఘన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి కారణం నిరుద్యోగమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. 'ఇలా ఎందుకు జరిగింది? దేశంలో ప్రధాన సమస్య నిరుద్యోగం.

# శ్రీ పీయూష్ గోయల్ “లాజిస్టిక్స్ ఈజ్ అక్రాస్ డిఫరెంట్ స్టేట్ (లీడ్స్) 2023ని విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర వాణిజ్యం ఫ్త పరిశ్రమలు, వినియోగ దారుల వ్యవహారాలు, ఆహారం ఒ ప్రజాపంపిణీ, మరియు జౌళి శాఖ మంత్రి, రాష్ట్ర. పియూష్ గోయల్ “లాజిస్టిక్స్ ఈజ్ అక్రాస్ డిఫరెంట్ స్టేట్ (లీడ్స్) 2023” నివేదికను న్యూఢిల్లీలో 16 డిసెంబర్ 2023న శ్రీమతి సమక్షంలో విడుదల చేశారు. సుమితా దావ్రా, ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్), ఆఖఎఎ, మిస్టర్ సజీవ్ పూరి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్– డిసిగ్నేట్, మరియు ఓతీ. మిహిర్ షా, భాగస్వామి, ఎర్నెస్ట్ ఒ యంగ్.ఈ సందర్భంగా శం. లాజిస్టిక్స్ రంగంలో మరింత విప్లవాత్మక సంస్కరణల కోసం రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు లీడ్స్ అంతర్దృష్టులను ఇస్తోందని, విక్షిత్ భారత్ గురించి మన దృక్పథం వైపు మమ్మల్ని తీసుకెళ్తోందని పీయూష్ గోయల్ అన్నారు. వ్యూహాత్మక అంతర్దృష్టులను అందించడం ద్వారా లాజిస్టిక్స్ సెక్టార్‌లోని వాటాదారులకు నివేదిక మార్గదర్శకంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. లాజిస్టిక్స్ పనితీరును మెరుగుపరచడానికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ప్రధానమంత్రి గతిశక్తిపై మౌలిక సదుపాయాల కల్పన, లాజిస్టిక్స్‌కు 'పరిశ్రమ' హోదా, మల్టీమోడల్ కనెక్టివిటీ, లాజిస్టిక్స్‌లో డిజిటల్ కార్యక్రమాలు, సిటీ లాజిస్టిక్స్ ప్లాన్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు మొదలైన ముఖ్యమైన కార్యక్రమాలను కూడా నొక్కి చెబుతుంది, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు నైపుణ్యాభివృద్ధికి ప్రాధన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. , కెపాసిటీ బిల్డింగ్, మరియు లాజిస్టిక్స్ పాలసీల అధికారికీకరణ, మానిటరింగ్ ఫ్రేమ్‌వర్క్‌ల అమలు మరియు గ్రీన్ లాజిస్టిక్స్ ప్రమోషన్. 2047 నాటికి భారతదేశాన్ని 3.5 ట్రిలియన్ డాలర్ల నుండి 35 ట్రిలియన్ డాలర్లకు 10 రెట్లు వృద్ధికి తీసుకెళ్లే మా ప్రయత్నంలో లాజిస్టిక్స్ రంగం మూలస్తంభంగా ఉంటుందని ఆయన అన్నారు.

రాజేష్ కుమార్ సింగ్, కార్యదర్శి డిజిటలైజేషన్‌ను పెంచడం వల్ల లాజిస్టిక్స్ ఖర్చు గణనీయంగా తగ్గుతుందని లీడ్స్ పేర్కొంది. గత తొమ్మిదేళ్లలో, లాజిస్టిక్స్ వంటి క్లిష్టమైన రంగాలలో ముఖ్యమైన జోక్యాలు చాలా అవసరమైన దృష్టిని పొందాయి, తద్వారా లాజిస్టిక్స్ రంగంలో వృద్ధికి దారితీసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, సమ్మతి భారం తగ్గింపు మరియు నియంత్రణ వ్యయాన్ని తగ్గించడంలో కొనసాగుతున్న పనిని సెక్రటరీ హైలైట్ చేశారు.కేంద్ర మరియు రాష్ట్ర/యుటి ప్రభుత్వాల నుండి సీనియర్ అధికారులు మరియు పరిశ్రమ నుండి ప్రతినిధులు తమ అంతర్దృష్టులను పంచుకోవడానికి మరియు రోజులోని వివిధ సెషన్లలో నిర్మాణాత్మక సంభాషణలలో పాల్గొనడానికి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

లీడ్స్ అనేది 2018లో ప్రపంచ బ్యాంక్ యొక్క లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ తరహాలో రూపొందించబడింది మరియు కాలక్రమేణా అభివృద్ధి చెందింది. ఒఖఎ పూర్తిగా అవగాహన-ఆధారిత సర్వేలపై ఆధారపడి ఉండగా, ఒఇంఆూ అవగాహన మరియు నిష్పాక్షికత రెండింటినీ కలుపుతుంది, తద్వారా ఈ వ్యాయామం యొక్క దృఢత్వం మరియు సమగ్రతను పెంచుతుంది.

లీడ్స్ వార్షిక వ్యాయామం యొక్క 5వ ఎడిషన్ – లీడ్స్ 2023 నివేదిక, రాష్ట్రం/యుటి స్థాయిలో లాజిస్టిక్స్ పనితీరు మెరుగుదలకు సంబంధించిన అంతర్దృష్టులను అందిస్తుంది. ఇది రాష్ట్రాలు మరియు ఋలలో వివిధ సంస్కరణల యొక్క మెరుగైన మొత్తం వాటాదారుల అవగాహన మరియు ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్ సర్వీసెస్ మరియు ఆపరేటింగ్ అండ్ రెగ్యులేటరీ ఎన్విరాన్‌మెంట్ అనే కీలక స్తంభాలలో రాష్ట్రాల పనితీరులో సానుకూల మార్పును సూచించే ఈ నివేదిక, సమాచార నిర్ణయం తీసుకోవడం మరియు సమగ్ర వృద్ధి కోసం ప్రాంత నిర్దిష్ట అంతర్దృష్టులను అందించడం ద్వారా రాష్ట్ర/ఋ ప్రభుత్వాలకు అధికారం ఇస్తుంది.

నివేదిక మే మరియు జూలై 2023 మధ్య నిర్వహించిన పాన్-ఇండియా ప్రైమరీ సర్వే ఆధారంగా 36 రాష్ట్రాలు/యూటీలలో 7,300కి పైగా ప్రతిస్పందనలను కలిగి ఉంది. అదనంగా, జాతీయ, ప్రాంతీయ మరియు రాష్ట్ర సంఘాల ద్వారా సులభతరం చేయబడిన 750 వాటాదారుల సంప్రదింపులు ఈ సమగ్ర మూల్యాంకనానికి గణనీయంగా దోహదపడ్డాయి.

# డిసెంబరు 17-18 తేదీలలో సూరత్ మరియు వారణాసిని సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబర్ 17-18 తేదీలలో గుజరాత్‌లోని సూరత్ మరియు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పర్యటించనున్నారు. డిసెంబర్ 17వ తేదీ ఉదయం 10:45 గంటలకు సూరత్ విమానాశ్రయంలో కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. ఉదయం 11:15 గంటలకు, ప్రధానమంత్రి సూరత్ డైమండ్ బోర్స్‌ను ప్రారంభిస్తారు.

ఆ తర్వాత వారణాసికి వెళ్లి మధ్యాహ్నం 3:30 గంటలకు విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొంటారు. సాయంత్రం 5:15 గంటలకు, అతను నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం 2023ని ప్రారంభిస్తారు.

డిసెంబర్ 18వ తేదీ ఉదయం 10:45 గంటలకు, ప్రధానమంత్రి స్వర్వేద్ మహామందిర్‌ను సందర్శిస్తారు, ఆ తర్వాత ఉదయం 11:30 గంటలకు బహిరంగ కార్యక్రమంలో ప్రారంభోత్సవం జరుగుతుంది.

మధ్యాహ్నం 1 గంటలకు, ప్రధాని విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొంటారు. ఆ తర్వాత, ఒక పబ్లిక్ ఫంక్షన్‌లో, మధ్యాహ్నం 2:15 గంటలకు, ప్రధానమంత్రి రూ. కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.

19,150 కోట్లు.

సూరత్ విమానాశ్రయం యొక్క కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభిస్తారు.

టెర్మినల్ భవనం 1200 మంది దేశీయ ప్రయాణీకులను మరియు 600 మంది అంతర్జాతీయ ప్రయాణీకులను పీక్ అవర్స్‌లో హ్యాండిల్ చేయగలదు మరియు పీక్ అవర్ సామర్థ్యాన్ని 3000 మంది ప్రయాణికులకు మరింతగా పెంచే సదుపాయాన్ని కలిగి ఉంది, వార్షిక నిర్వహణ సామర్థ్యం 55 లక్షలకు పెరుగుతుంది. టెర్మినల్ భవనం, ఇది సూరత్ నగరానికి ప్రవేశ ద్వారం, దాని స్థానిక సంస్కృతి మరియు వారసత్వంతో రూపొందించబడింది, సారాంశం లోపలి మరియు వెలుపలి రెండింటిలోనూ ప్రతిబింబించేలా నిర్ధారిస్తుంది, సందర్శకులకు స్థలం యొక్క భావాన్ని సృష్టిస్తుంది. అప్‌గ్రేడ్ చేయబడిన టెర్మినల్ భవనం యొక్క ముఖభాగం సూరత్ నగరంలోని 'రాందర్' ప్రాంతంలోని పాత గృహాల యొక్క గొప్ప మరియు సాంప్రదాయ చెక్కతో ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. విమానాశ్రయంలోని ఉఖీఎఊం ఎఎ కంప్లైంట్ కొత్త టెర్మినల్ బిల్డింగ్‌లో డబుల్ ఇన్సులేటెడ్ రూఫింగ్ సిస్టమ్, శక్తి పొదుపు కోసం కానోపీలు, తక్కువ వేడిని పొందే డబుల్ గ్లేజింగ్ యూనిట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, మురుగునీటి శుద్ధి కర్మాగారం మరియు రీసైకిల్ చేసిన నీటి వినియోగం వంటి వివిధ స్థిరత్వ ఫీచర్లు ఉన్నాయి. ల్యాండ్‌స్కేపింగ్ మరియు సోలార్ పవర్ ప్లాంట్ కోసం

# రాంచీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీని సందర్శించిన కేంద్ర మంత్రి అర్జున్ ముండా



న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర వ్యవసాయం ఒ రైతుల సంక్షేమం మరియు గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా రాంచీలోని గర్ఖతంగాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీని సందర్శించారు మరియు అక్కడికి చేరుకోగానే గిరిజన పిల్లలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీ అర్జున్ ముండా తూర్పు ప్రాంతంలోని ICAR పరిశోధనా సముదాయాన్ని కూడా సందర్శించారు మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెకండరీ అగ్రికల్చర్‌లోని వ్యవసాయ పారిశ్రామికవేత్తలు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలతో సంభాషించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీలో, శ్రీ అర్జున్ ముండా రాంచీ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ సంజయ్ సేథ్ మరియు డైరెక్టర్ డాక్టర్ సుజయ్ రక్షిత్‌తో కలిసి మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి కోసం ఇన్‌స్టిట్యూట్ యొక్క వివిధ కార్యకలాపాలను సమీక్షించారు. శ్రీ అర్జున్ ముండా తన ప్రసంగంలో మన దేశం గ్రామాలలో నివసిస్తుందని, గ్రామీణ ప్రజలకు వ్యవసాయం ప్రధాన జీవనాధారమని అన్నారు. వ్యవసాయ వృద్ధికి గ్రామీణాభివృద్ధికి సన్నిహిత సంబంధం ఉంది. వ్యవసాయ వృద్ధి వేగాన్ని వేగవంతం చేయడానికి సమగ్ర పద్ధతిలో సూక్ష్మజీవుల బయోటెక్నాలజీ సామర్థ్యాన్ని ఉపయోగించుకునే విశాల దృక్పథంతో ఇన్‌స్టిట్యూట్ పనిచేస్తోందని ఆయన అన్నారు.

తూర్పు ప్రాంతం కోసం ICAR పరిశోధనా సముదాయంలో, మంత్రి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మరియు స్థానిక రైతులతో సంభాషించారు మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో సహకారం అందిస్తున్న రైతులకు తన కృతజ్ఞతలు తెలిపారు. మన రైతుల కృషి మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన వ్యవసాయ డ్రోన్‌లను ప్రవేశపెట్టడం వంటి అదనపు కార్యకలాపాలకు పంట స్ప్రేయింగ్ మరియు క్రాప్ మానిటరింగ్ వంటి సాంకేతికతల కారణంగా దేశం ఆహార ఉత్పత్తిలో స్వావలంబన సాధించింది.

ప్రభుత్వం ప్రారంభించిన పిఎం ఫసల్ బీమా మరియు పిఎం కిసాన్ సమృద్ధి వంటి అనేక ముఖ్యమైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ముండా రైతు సమాజాన్ని కోరారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెకండరీ అగ్రికల్చర్‌లో ఆగ్రో ఎంటర్‌ప్రెన్యూర్స్ మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలతో సంభాషిస్తున్నప్పుడు, శ్రీ ముండా లాక్ సాగు, ప్రాసెసింగ్ మరియు ఇతర దేశాలకు ఎగుమతి చేసే సవాళ్లు మరియు అవకాశాలకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్ యొక్క విభిన్న కార్యకలాపాల గురించి వివరంగా చర్చించారు.

జార్ఖండ్ రాష్ట్రం లక్క ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది మరియు జార్ఖండ్‌లోని వాతావరణం కూడా లక్క సాగుకు అనుకూలంగా ఉంటుంది.

# న్యూఢిల్లీలో ఆసియాన్-ఇండియా మిల్లెట్ ఫెస్టివల్ ప్రదర్శన



న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర వ్యవసాయం మరియు రైతుల సంక్షేమం మరియు గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా ఈరోజు న్యూఢిల్లీలోని ఆఒఈ ప్రొమెనేడ్ మాల్‌లో ఆసియాన్-ఇండియా మిల్లెట్ ఫెస్టివల్ ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కార్యదర్శి శ్రీమతి మణీందర్ కౌర్, సంయుక్త కార్యదర్శి శుభా ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలిసి భారత మిషన్ టు ఆసియాన్ (అసోసియేషన్ ఆఫ్ ఆగ్నేయాసియా నేషన్స్) రెండు రోజుల ఆసియాన్-ఇండియా మిల్లెట్ ఫెస్టివల్ 2023ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరానికి అనుగుణంగా, ఈ పండుగ అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. మరియు మిల్లెట్ మరియు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులకు పెద్ద మార్కెట్‌ను ఏర్పాటు చేయండి.

మిల్లెట్ ఆధారిత ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఈఖూహ) మరియు అగ్రి ఎంటర్‌ప్రెన్యూర్స్ పాల్గొనే పండుగలో భాగంగా జరుగుతున్న మిల్లెట్-సెంట్రిక్ ఎగ్జిబిషన్‌ను శ్రీ అర్జున్ ముండా సందర్శించారు.

ఇంటరాక్షన్ సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పిఎం ఫసల్ బీమా మరియు పిఎం కిసాన్ సమృద్ధి వంటి అనేక ముఖ్యమైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి రైతు సమాజాన్ని కోరారు.

ఈ ప్రదర్శన ఆసియాన్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, సాంస్కృతిక మరియు పాక వైవిధ్యాన్ని జరుపుకోవడం మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం స్థిరమైన మిల్లెట్ వద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ భారత్ మండపంలో 'అతి విశిష్ట రైలు సేవా పురస్కారం'




న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు ఢ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా వివిధ జోన్‌లు/ డివిజన్‌లు, ప్రొడక్షన్ యూనిట్లు ఢ రైల్వే పిఎస్‌యుల నుండి 100 మంది రైల్వే ఉద్యోగులకు 'అతి విశిష్ట రైలు సేవా పురస్కార్' (ంఎఖీూఖ)ని ప్రదానం చేశారు. వారి అత్యుత్తమ సేవలు. రైల్వే ఉద్యోగుల్లో ఉత్తమ విధానాలను ప్రోత్సహించడానికి 21 షీల్డ్‌లను కూడా ఆయన అందించారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన 68వ రైల్వే వీక్ సెంట్రల్ ఫంక్షన్‌లో అవార్డులు/షీల్డ్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు చైర్‌పర్సన్ & సిఇఓ మరియు సభ్యులు, జోనల్ రైల్వే జనరల్ మేనేజర్‌లు మరియు రైల్వే మరియు రైల్వే యొక్క పిఎస్‌యు ల ఉత్పత్తి యూనిట్ల అధిపతులు పాల్గొన్నారు.

అవార్డులు మరియు షీల్డ్‌లను ప్రదానం చేసిన తర్వాత ఆగస్టు సమావేశాన్ని ఉద్దేశించి, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, వారి అసాధారణ పని మరియు కృషికి అవార్డు గ్రహీతలందరినీ అభినందించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రైల్వేలో పరివర్తనాత్మక పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. గత 40 ఏళ్లలో కంటే 9.5 ఏళ్లలో ఎక్కువ విద్యుద్దీకరణ జరిగింది. ఈ పరివర్తన వెనుక ఉన్న పెద్ద చిత్రం ఏమిటంటే, 2015లో ప్రధానమంత్రి రైలు బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌తో విలీనం చేసినప్పుడు, రైల్ గ్రాంట్‌పై ముందుగా చెల్లించాల్సిన వడ్డీ/ మూలధన ఛార్జీలు అవసరం లేదు మరియు ఇది రైల్వేలకు అన్ని ఆర్థిక అడ్డంకులను తొలగించింది. రైల్వేలకు అతిపెద్ద సమస్యగా ఉన్న పెట్టుబడి లేకపోవడం ఇప్పుడు గతం.

రైల్వేతో ప్రజల ఆశలు ఇప్పుడు నెరవేరుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. ఇది రైల్వేల స్వర్ణ కాలం అని, దీని వెనుక మీరందరూ ఉన్నారని ప్రధాని తరచుగా చెబుతుంటారు. రైల్వే ఉద్యోగులందరి ఈ నిబద్ధత మనమందరం మన దేశం కోసం చేస్తున్నందున ప్రతి ఒక్కరూ గర్వపడుతున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు రికార్డు స్థాయిలో మరియు వేగంతో అభివృద్ధి చేయబడుతున్నాయి. వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడే అనేక కొత్త విషయాలు జరుగుతున్నాయి.

రైల్వేల ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులలో భారీ పొదుపు గురించి శ్రీ వైష్ణవ్ మాట్లాడుతూ, "ఇటువంటి రవాణా, రోడ్డు మార్గంలో చేస్తే, ఇంధన ఖర్చుతో పాటు అధిక ఖర్చులు ఉంటాయి. ఒక అంచనా ప్రకారం, 3000 మిలియన్ టన్నుల కొత్త కార్గో ఉంటుంది, అందులో సగం రైల్వేకు లభిస్తే అది 16,000 కోట్ల లీటర్ల ఇంధనం మరియు రూ. దీని ద్వారా 1,28,000 కోట్లు ఆదా అవుతుంది, ఇది దేశానికి పెద్ద విజయం మరియు ఆదా అవుతుంది.

దేశ ఆర్థిక వృద్ధిని వివరిస్తూ, 2014లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 10వ స్థానంలో ఉండగా, 2004లో భారత్ ఇప్పటికే 10వ స్థానంలో ఉందని, అందువల్ల అది నష్టపోయిన దశాబ్దమని కేంద్ర మంత్రి అన్నారు. ఇప్పుడు, భారతదేశం 5వ స్థానంలో ఉంది మరియు రాబోయే సంవత్సరాల్లో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం మరియు దార్శనికతతో, భారతదేశం త్వరలో ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ యొక్క స్థానాన్ని సాధిస్తుంది. "మనమందరం వలసవాద మనస్తత్వాన్ని మార్చుకోవాలి మరియు 2027 నాటికి మనం మొదటి ముగ్గురిలో ఒకరిగా అవుతాము. భారతదేశ వృద్ధి ప్రయాణంలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయి. మేము లాజిస్టిక్స్ ఖర్చులలో మాత్రమే పెద్ద మొత్తంలో ఆదా చేస్తున్నాము. రైల్వేతో మానసికంగా అనుబంధం ఉన్న ప్రధానమంత్రిని కలిగి ఉండటం మనందరి అదృష్టం. ప్రధానమంత్రి తరచూ నాతో చాలా అనుభవాలను పంచుకున్నారు, అది రైల్వేల పనితీరు గురించి లోతైన అవగాహన ఉన్నవారి నుండి మాత్రమే వస్తుంది. రైల్వేల పట్ల ఆయనకు చాలా నిబద్ధత ఉంది మరియు రైల్వే ఉద్యోగులందరూ ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో దేశాభివృద్ధికి కృషి చేస్తూనే ఉండే బృందంలో భాగమే. మీరందరూ దేశ నిర్మాణానికి ఎంతో సహకరిస్తున్నారు మరియు భవిష్యత్తులో కూడా మీరు ఇదే సమర్థత, ప్రేరణ మరియు అంకితభావంతో ఇలాగే పని చేస్తారని ఆశిస్తున్నాను. శ్రీ వైష్ణవ్ ముగించారు.:రైల్వేల ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులలో భారీ పొదుపు గురించి శ్రీ వైష్ణవ్ మాట్లాడుతూ, "ఇటువంటి రవాణా, రోడ్డు మార్గంలో చేస్తే, ఇంధన ఖర్చుతో పాటు అధిక ఖర్చులు ఉంటాయి. ఒక అంచనా ప్రకారం, 3000 మిలియన్ టన్నుల కొత్త కార్గో ఉంటుంది, అందులో సగం రైల్వేకు లభిస్తే అది 16,000 కోట్ల లీటర్ల ఇంధనం మరియు రూ. దీని ద్వారా 1,28,000 కోట్లు ఆదా అవుతుంది, ఇది దేశానికి పెద్ద విజయం మరియు ఆదా అవుతుంది.

రైల్వే బోర్డు చైర్‌పర్సన్, శ్రీమతి జయ వర్మ సిన్హా తన స్వాగత ప్రసంగంలో, భారతీయ రైల్వే గత కొన్నేళ్లుగా అద్భుతమైన విజయాలను సాధించిందని, ప్రయాణికుల రవాణా కోసం 34 కొత్త వందేభారత్ రైళ్లు, అమృత్ భారత కింద 1309 స్టేషన్ల పునరాభివృద్ధి వంటి వి మెరుగుపడతాయని అన్నారు. మొత్తం అనుభవం మరియు ప్రయాణీకులకు సమయాన్ని ఆదా చేస్తుంది. రైలు భద్రత గురించి మాట్లాడుతూ, వేగం మరియు స్కేల్‌తో అమలు చేస్తున్న కవాచ్‌తో సహా మొత్తం భద్రతను మెరుగుపరచడానికి రైల్వేలు అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నాయని అఖీః తెలిపింది. భవిష్యత్తు గురించి మాట్లాడుతూ, మిషన్ 3000 మిలియన్ టన్నుల సరుకుతో సహా మేము అమలు చేయబోయే భవిష్యత్తు కోసం చాలా కొత్త కార్యక్రమాలు ఉన్నాయని ఆమె అన్నారు; ఉఖీఉఅలో వేగాన్ని పెంచడం; ఈశాన్య మరియు జమ్మూ కాశ్మీర్‌తో సహా అన్ని అనుసంధానం లేని ప్రాంతాలు త్వరలో అనుసంధానించబడతాయి. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, శ్రీమతి సిన్హా మాట్లాడుతూ, "ఈ అవార్డు గ్రహీతలందరి శ్రేష్ఠత మరియు నిబద్ధత రైల్వేను కొత్త శిఖరాలకు తీసుకెళుతోంది" అని అన్నారు. భారతదేశాన్ని 'విక్షిత్ భారత్' లేదా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో రైల్వే కీలక పాత్ర పోషిస్తుంది' అని ఆమె తెలిపారు.

# కేంద్రీయ విద్యాలయ సంస్థాన్ డైమండ్ జూబ్లీ వేడుకకు హాజరైన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ఢ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు న్యూఢిల్లీలో కేంద్రీయ విద్యాలయ సంగతన్ డైమండ్ జూబ్లీ వేడుకలకు హాజరయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీమతి. అన్నపూర్ణా దేవి; విద్య మరియు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్; సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఢ లిటరసీ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీ సంజయ్ కుమార్; ఎయిర్ వైస్ మార్షల్, మనోజ్ కుమార్ మెహ్రా; కమిషనర్, ఐఖూ, శ్రీమతి. నిధి పాండే; పద్మశ్రీ మరియు అర్జున అవార్డు గ్రహీత మరియు కేంద్రీయ విద్యాలయ పూర్వ విద్యార్థి శ్రీమతి. దీపా మాలిక్; మరియు ఇతర ఉన్నతాధికారులు మరియు అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కెవిఎస్ 60 ఏళ్ల ప్రయాణంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కూడా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయంపై ఓ షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. కేంద్రీయ విద్యాలయ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.శ్రీ ప్రధాన్ ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, కేంద్రీయ విద్యాలయ సంగతన్ వజ్రోత్సవ వేడుకలను జరుపుకున్నందుకు మరియు గత ఆరు దశాబ్దాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం పిల్లల బహుమితీయ వ్యక్తిత్వాలను పెంపొందించే ప్రయోగశాల అని కూడా ఆయన హైలైట్ చేశారు. దేశాభివృద్ధిలో కేంద్రీయ విద్యాలయం ప్రధాన కారకంగా పనిచేస్తుందని, 2047 నాటికి విక్షిత్ భారత్‌ను రూపొందించే లక్ష్యాన్ని సాకారం చేయడంలో వారి పాత్ర చాలా ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. దేశంలో పాఠశాలలు తమ సహాయ సహకారాలను అందించడం కొనసాగించాలని శ్రీ ప్రధాన్ ఆకాంక్షించారు. -21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా మరియు NEP 2020 అమలుతో విద్య ద్వారా నిర్మించడం. కేంద్రీయ విద్యాలయాల విద్యార్థులు భావి ఆలోచనలు, మేధావులుగా ఎదుగుతారని ఆయన అన్నారు.

రాబోయే 25 సంవత్సరాలలో KVS యొక్క నాయకత్వ పాత్రపై విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, అమృత్ కాల్ సమయంలో, అతను NEP మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI ) వంటి పురోగతులతో సమలేఖనం చేస్తూ ఆధునిక బహుమితీయ విధానాలను అనుసరించాలని వాదించాడు.

శ్రీ సంజయ్ కుమార్ తన ప్రసంగంలో కేంద్రీయ విద్యాలయంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు మరియు పాఠశాల విద్యా రంగంలో వారి కృషిని హైలైట్ చేశారు. ప్రముఖ కెవి పూర్వవిద్యార్థి శ్రీమతి. దీపా మాలిక్, పారా ఒలింపియన్ మరియు వైస్ ఎయిర్ మార్షల్ మనోజ్ కుమార్ మెహ్రా కూడా సభను ఉద్దేశించి ప్రసంగించారు మరియు కార్యక్రమంలో తమ పాత పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు.

కేంద్రీయ విద్యాలయ సంగతన్ 1963లో కేవలం 20 రెజిమెంటల్ పాఠశాలలతో బదిలీ చేయదగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వార్డులకు మరియు అకడమిక్ సెషన్‌లో నిరంతరాయంగా పాఠశాల విద్యను అందించడానికి స్థాపించబడింది. ప్రారంభంలో, ఈ పాఠశాలలు భారీ సంఖ్యలో రక్షణ ఉద్యోగులను మోహరించిన ప్రాంతాలలో స్థాపించబడ్డాయి.

సంపూర్ణ విద్యార్థి అభివృద్ధికి కట్టుబడి ఉన్న కేంద్రీయ విద్యాలయాలు, విద్యాపరమైన అభ్యాసం మరియు శారీరక కార్యకలాపాల మధ్య సమతుల్యతను నొక్కిచెబుతూనే ఉన్నాయి. KVS జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయడం, ఇతర ముఖ్యమైన కార్యక్రమాలతో పాటు కేంద్రీయ విద్యాలయాల్లో బాల వాటికలను ప్రారంభించడంలో గణనీయమైన ముందడుగు వేసింది.

# అసెంబ్లీకి పంపిన ఇందూరు ప్రజలకు సేవకుడిగా ఉంటా - ధన్పాల్

నిజామాబాద్, డిసెంబర్ 16:అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన ఇందూరు ప్రజలకు రుణపడి ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనా రాయణ అన్నారు. ఉత్కంఠ గా కొనసాగిన అసెంబ్లీ ఎన్నికల్లో? సమాజ సేవకు డిగా.. ప్రజల మనసు గెలిచి? భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించి? అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శనివారం మొట్ట మొదటిసారిగా నిజామాబాద్ నగరానికి విచ్చేసిన. ధన్పాల్ సూర్యనారాయణకు అడుగడు గునా.. ఇందూర్ ప్రజలు నీరాజనం పలికారు. జైశ్రీరామ్ నినాదాలతో ఇందూరు దద్దరి ల్లింది.



నిజామాబాద్ నగరం లోని మాధవ నగర్ సాయిబా బా, లక్ష్మీ గణపతి ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అర్బన్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి నిజాంబాద్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా బోర్గాం బ్రిడ్జి వద్ద నేల తల్లి కి నమస్కరించి? బైక్ ర్యాలీని ప్రారంభించారు. బోర్గాం బ్రిడ్జి వద్ద.. బిజెపి నాయకులు గజమాలతో ఘనంగా సత్క రించారు.. కమలం గుర్తుతో? కాషాయ మయంగా ప్రత్యేకంగా అలంకరించిన బుల్లెట్ వాహనంపై ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్ దన్పాల్ పాల్గొన్నారు. యువకులు కేరింతలతో బైక్ ర్యాలీలో నృత్యాలు చేసన్తూ సంబురంగా పాల్గొన్నారు.. నగరంలోని పుర వీధులలో ఇందూరు ప్రజలు ధన్పాల్ సూర్యనారాయణకు ఘనంగా స్వాగతం పలికారు. నిజామాబాద్ నగరంలోని బోర్గాం బ్రిడ్జి వద్ద ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ , హనుమాన్ జంక్షన్ , పూలంగ్, గోల్ హనుమాన్, పెద్ద బజార్, గాంధీ చౌక్ బస్టాండ్, రైల్వే స్టేషన్,సుభాష్ నగర్ వద్ద గల అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం వరకు ర్యాలీ కొనసాగింది

# కేసీఆర్ కుటుంబ సభ్యుల పాస్ పోర్టులు సీజ్‌కు బండి డిమాండ్ ..

కరీంనగర్, డిసెంబర్ 16: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యుల పాస్ పోర్టులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు బిజెపి ఎంపి బండి సంజయ్ . బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, . లేకపోతే అందరూ దేశం దాటి పారిపోయే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు.. గత పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం విచారణ జరపాలని కోరారు. కాగా , ఈ నెలాఖరులో 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కూడా నిర్వపిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఆత్మీయ సమ్మేళనం ఉండనుందని చెప్పారు.

# రాజు ఎమిర్ షేక్ కన్నుమూత ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా ఉన్న కువైట్ పాలకుడు, ఎమిర్ షేక్ నవాఫ్ అల్-అహ్మద్ అల్-సబా మరణించారు.. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు నేడు ఆయన ఆరోగ్యం విషమించడంతో కన్నుమూశారు..గత మూడేళ్లుగా పాలకుడిగా ఉన్న ఎమిర్ వయస్సు 86 సంవత్సరాలు..రాజు షేక్ నవాఫ్ మరణించడంపై విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం తెలుపుతున్నట్లు కువైట్ ప్రభుత్వ టెలివిజన్ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం రాజు చనిపోవడంతో, క్రౌన్ ప్రిన్స్‌గా ఉన్న షేక్ మిషాల్ అల్-అహ్మద్ అల్-సభా కువైట్‌కి రాజు అయ్యారు. ప్రస్తుతం ఇతడికి 83 ఏళ్లు.

# కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మనీ ప్రసంగించిన అనంతరం కంట్రోల్ గ్లోబల్ ఏఐ కాన్క్లేవ్‌లో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర


న్యూఢిల్లీ, డిసెంబర్ 16:2023 డిసెంబర్ 16న బెంగుళూరులో జరగనున్న మనీకంట్రోల్ గ్లోబల్ ఏఐ కాన్క్లేవ్‌లో 'ఎఐ ఇన్నోవేషన్ అండ్ రెగ్యులేషన్: ఎ ఫైన్ బ్యాలెన్స్' డిసెంబర్ 14, 2023న ముగిసిన ఎఐ 2023లో గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ నేపథ్యంలో.

ఈ కార్యక్రమంలో ప్రపంచ మరియు భారతీయ ఆలోచనా నాయకులు, ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతరాయం కలిగించేవారితో సహా విభిన్నమైన వాటాదారుల సమూహం పాల్గొంటుంది. ఇటీవల ముగిసిన ఉఖంఎ 2023లో, మంత్రి ఎఐ యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు, "ఎఐ యొక్క పెరుగుదల, పరిపక్వత మరియు దాని సంభావ్య సామర్థ్యాలు సురక్షితంగా, విశ్వసనీయంగా ఉండేలా మనం ఏమి చేయాలి అనే దాని గురించి సంభాషణలు జరిగేలా చేస్తుంది. మరియు మంచి కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది.

బెంగళూరు పర్యటన సందర్భంగా, శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ బెంగళూరులో "విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర"లో కూడా పాల్గొంటారు. 30 నవంబర్ 2023న కర్ణాటకలోని చిక్కబళ్లాపురలో యాత్రలో తన మునుపటి ప్రసంగం సందర్భంగా, ఆయన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సంభాషించారు మరియు 2014లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన పరివర్తన మిషన్‌ను నొక్కి చెప్పారు. ఆయన ప్రసంగాన్ని అనుసరించి, మంత్రి స్వయంగా గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు. ఖఓ ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు ఒఖఉ సిలిండర్లు.విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర జాతీయ అభివృద్ధి కోసం ప్రభుత్వ విస్తృత దృక్పథానికి సమగ్రమైనది, ఇది భారతీయులందరి జీవన నాణ్యతను పెంపొందించడం మరియు స్థిరమైన పురోగతిని నడిపించడం లక్ష్యంగా ఉంది.

# పుట్టిన రోజు వేడుకల్లో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించండి

## - రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి




హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు, తెలంగాణ ఇన్చార్జ్ మోమిన్ షబానా పుట్టినరోజు పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోమిన్ షబానా రెడ్ క్రాస్ గురించి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అనారోగ్యం కలుగుతుందని అపోహలు వద్దన్నారు. మనిషి శరీరంలో రక్తం నిత్యం వృద్ధి చెందుతూనే ఉంటుందని, రక్తదానం చేయడం వల్ల పాత రక్తం స్థానంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయన్నారు. రక్త దానం చేయడం వల్ల శరీరంలో మరింత రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, రెడ్ క్రాస్ యం సి మెంబర్ జ్యోతి, మోమిన్ షబాన, తనయుడు అలీ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లు వెంకట్, గోపి, సత్య లక్ష్మి, ఏపీ లక్ష్మి ఎస్ ఎం ప్రగతి, రూప తదితరులు పాల్గొని పండ్లు, బిస్కెట్లు, బ్రేడ్ పంపిణీ చేశారు.

# ఆనాడు ఉద్యమకాలంలో సీఎం రేవంత్ ఎక్కడున్నరు.. ప్రశ్నించిన హరీశ్‌రావు



హైదరాబాద్, డిసెంబర్ 16: ఆ నాడు తెలంగాణ ఉద్యమం జరిగిన సమయంలో రేవంత్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష గొంతునొక్కేలా ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. మూడు నిమిషాల్లో మూడుసార్లు మైక్ కట్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందని.. చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి ఏంటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మాకు మైక్ ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారంటూ ప్రశ్నించారు.

మేమం మాట్లాడితే మైక్‌లు కట్ చేసి సభను వాయిదా వేశారన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. పీవీ నరసింహారావుకు గుంటెడు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లు అన్నీ అబద్దాలు చెబుతున్నారని, ప్రజాస్వామ్యబద్దంగా ఉంటామని చెప్పి గొంతు నొక్కుతున్నారన్నారు. అమరవీరులను బీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవించిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అన్నీ స్వీపింగ్ కామెంట్ చేస్తున్నారని.. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల గురించి మాట్లాడి నైతిక హక్కు రేవంత్‌కు లేదన్నారు. రేవంత్‌కు ఉద్యమం గురించి మాట్లాడే హక్కు లేదని.. ఆ నాడుఉద్యమకాలంలో రేవంత్ ఎక్కడున్నరన్నారు.

కానిస్టేబుల్ కృష్ణయ్య కుటుంబాన్ని అక్కున చేర్చుకున్నామన్నారు. వ్యవసాయ వృద్ధిరేటులో తెలంగాణ రెండోస్థానంలో నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో 1.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒక ఏడాదిలో 24లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని.. వ్యవసాయ వృద్ధిరేటులో నేడు తెలంగాణ రెండోస్థానంలో ఉన్నదన్నారు. మిరపపంటలో తెలంగాణ నెంబర్ వన్ ఉందన్నారు. మేం సంపద పెంచినం.. పేదలకు పంచామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని.. రైతుబీమా ఎందుకని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గాయన్నారు.

కేసీఆర్ పాలనలో భూగర్భ జలాలు పెరిగాయని.. తెలంగాణలో ఆరున్నర మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని. బోర్ల కింద, ప్రాజెక్టుల కింద ఆయకట్టు పెరిగిందని తెలిపారు. చంద్రబాబు పాలమూరును దత్తత తీసుకొని ఎండబెట్టారని.. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా చేసిన చరిత్ర మాదన్నారు. పాలమూరు పచ్చబడేలా చేశామన్నారు. అప్పుడు బలిదేవత అన్న సోనియా ఇప్పుడు దేవత అయ్యింది అంటూ విమర్శించారు. రాజకీయం కోసం కాంగ్రెస్ కపట ప్రేమ చూపిస్తుందని.. తెలంగాణ అమరుల చావుకు సోనియాగాంధీ కారణం కాదా?.. సోనియాగాంధీని బలిదేవత అన్నది రేవంత్ కాదా? అంటూ నిలదీశారు. సంపద పెంచి ప్రజలకు పంచిన ఘనత బీఆర్ఎస్‌దని.. అప్రజాస్వామ్యంగా కాంగ్రెస్ మా గొంతు నొక్కుతుందని.. సభ జరిగిన తీరు చాలా దురదృష్టకరమంటూ మండిపడ్డారు.

# గర్ల్‌ఫ్రెండ్‌ను చితక్కొట్టి.. ఆమెపై కారెక్కించిన బాయ్‌ఫ్రెండ్

ముంబై, డిసెంబర్ 16: మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ అధికారి కుమారుడు.. తన గర్ల్‌ఫ్రెండ్‌ను చిత్రహింసలకు గురి చేశాడు. మిత్రులతో కలిసి ఆమెను కొట్టి.. ఆమెపై డ్రైవర్‌తో కారెక్కించాడు. ఈ ఘటన థానేలో జరిగింది. ప్రియా సింగ్ అనే 26 ఏళ్ల మహిళ తనపై జరిగిన దాడి గురించి ఇన్‌స్టాలో పోస్టు పెట్టింది. చావుదెబ్బలు కొట్టి.. కారెక్కించిన ఫోటోలను ఆమె అప్‌లోడ్ చేసింది. ఓ వాగ్వాదం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు ఆమె తన కథనంలో పేర్కొన్నది. థానేలో ఉన్న ఓ హోటల్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది.మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ గైక్వాడ్ కుమారుడు అశ్వజిత్ గైక్వాడ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. గత అయిదేళ్ల నుంచి అశ్వజిత్, ప్రియా మధ్య రిలేషన్ ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌కు రావాలంటూ ప్రియాను అశ్వజిత్ ఆహ్వానించాడు. ఆ ఈవెంట్‌కు వెళ్లిన ఆమెపై ఫ్రెండ్స్‌తో కలిసి అతను దురుసగా ప్రవర్తించాడు.అయితే ప్రైవేట్‌గా మాట్లాడాలి అంటూ పక్కకు వెళ్లినా.. బాయ్‌ఫ్రెండ్ వచ్చి దాడి చేసినట్లు ఆమె తన పోస్టులో చెప్పింది. స్నేహితుడితో కలిసి భాయ్‌ఫ్రెండ్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని, తనను తిట్టవద్దు అని చెప్పినా వినిపించుకోలేదని, తనపై భాయ్‌ఫ్రెండ్ చేయి చేసుకున్నాడని, తన గొంతును నొక్కే ప్రయత్నం చేశాడని, అతన్ని తోసి వేయడంతో.. తనను కొట్టాడని, అతని స్నేహితుడు కూడా తనను కిందపడేశాడని ప్రియా తన పోస్టులో తెలిపింది.



## ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

మరియు పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో

జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి

**నెమలీకలు-నెమరువేతలు**




**పరిచయ సభ**

అధ్యక్షులు

**డా. ఏనుగు నరసింహారెడ్డి**

ముఖ్య అతిథి

**సమ్మెట ఉమాదేవి**

విశిష్ట అతిథి

**మామిడి హరికృష్ణ**

గౌరవ అతిథి

**సుధాకర్ నీల్**

ఆత్మీయ అతిథులు

**కోడూరి విజయ్‌కుమార్**

**గుడిపాటి**


వేదిక: రవీంద్రభారతి మినీహాలు, హైదరాబాద్

తేదీ: ఆదివారం, 17 డిసెంబర్ 2023

ఉదయం 10.30 గంటలకు

అందరూ ఆహ్వానితులే

# ఆర్యవైశ్య సంఘం కోశాధికారిగా సుద్దాల వెంకటేష్..



కరీంనగర్, డిసెంబర్ 16:(నేటి నిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం (మహాసభ) కోశాధికారి గా సుద్దాల వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ నియామక ఉత్తర్వు పత్రాన్ని జారీ చేశారు. వైశ్య భవన్ లో జరిగిన ఓ కార్యక్రమం సందర్భంగా వెంకటేష్ కు నియామక పత్రాన్ని పట్టణ అధ్యక్షులు రాజేందర్ అందించారు.ఆర్య వైశ్య అభ్యున్నతికి కృషి చేస్తూ పేద ఆర్య వైశ్యులకు సహాయ సహకారాలు అందించాలని, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ నియమ నిబంధనల ప్రకారం సంఘ పటిష్టత కోసం కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు రాజేందర్ఈ సందర్భంగా సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు వి వి మల్లికార్జున్, కొండా రాంబాబు, వెంగలదాసు వెంకట రమణ, కైలాస నవీన్, గౌరిశెట్టి సుమన్, మేడిశెట్టి శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, శ్రావణ్ కుమార్, జిడిగె సాయి కృష్ణ,బొద్దు శ్రీ రాములు, నకిరకొమ్ముల శ్రీనివాస్, నవీన్, సంతోష్, కుమార్ పాల్గొన్నారు.

# కోనసీమ ప్రజల మధ్య ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిచ్చు రగిలిచ్చారు

### -మాజీ ఎంపీ హర్ష కుమార్ తీవ్ర ఆగ్రహం

అమలాపురం డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కోనసీమ ప్రజల మధ్య ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసీపీ నేతలు చిచ్చు రగిలిచ్చారని మాజీ ఎంపీ హర్ష కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ..."దళిత, దళితేతరుల మధ్య జగన్ అంతరం సృష్టించారు. జిల్లా పేరుతో కావాలని వైసీపీ ప్రభుత్వం కావాలని నాటకాలు ఆడింది. అన్ని జిల్లాలు ప్రకటిచ్చినప్పుడు ఆనాడే అంబేద్కర్ పేరు పెట్టి ఉంటే నా సోదరులకు అభ్యంతరం ఉండేది కాదు. జిల్లా పేరు పెట్టడంపై అభ్యంతరాలు తెలపమని చెప్పి ఉద్యమాన్ని లేవదీశారు. ఉద్యమంతో సంబంధం ఉన్న వాళ్లని, లేని వాళ్లని అందర్నీ పోలీసులు లోపలేశారు. గ్రామీణ ప్రాంతాలల్లో కుల మతాలకు అతీతంగా మావా, బావ, అంటూ బంధుత్వాలతో పెంచుకుని నేపథ్యం ఉండేది. కానీ కొంతమంది వల్ల ఈ కులాల మధ్య వ్యత్యాసం అనేది దూరం దూరంగా పెరిగిపోయింది. 22వ తేదీన సాయంత్రం 4 గంటలకు అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో నా అభిమానులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారని..ఈ కార్యక్రమంలో నా అభిమానులు అందరూ పాల్గొనాలి" అని హర్ష కుమార్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి ఎంపిక



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి ఎస్.ఎఫ్. రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పడే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సమీపించుకోవాలని తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని వారు సూచించారు. శనివారం సిరిసిల్ల మినీ స్టేడియం లో జరిగిన ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో పాఠశాల కు చెందినటువంటి గోలి శ్రీ ఉత్వన్ అండర్ 17 బాలికల విభాగంలో విశేష ప్రతిభను కనబర్చడమే కాకుండా త్వరలో నిర్వహింపబడే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం చాలా గొప్పవిషయమని మరియు స్పూర్తిదాయకమని విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతను జిల్లా విద్యాధికారి ఏ. రమేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవత ప్రభాకర్, పీటీలు అభినందించారు. రాష్ట్రస్థాయి స్థాయిలోను వ్యూహాత్మకంగా పై చేయి సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వెంకటేష్, డీన్ గాజుల గణేష్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని ఎంపీగా గెలిపించాలి

### - బీజేపీ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): రాబోయే




పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని ఎంపీగా గెలిపించాలని బీజేపీ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన కరీంనగర్ పార్లమెంటరి నియోజకవర్గ స్థాయి సమవేశంలో వికాస్ పాల్గొని, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రజలకు బహుమతిగా రామ మందిరాన్ని నిర్మించారని, తిరిగి బహుమతిగా బండి సంజయ్ ని ఎంపీగా గెలిపించి, పార్లమెంటుకు పంపాలని కోరారు. అదే కాకుండా మన దేశభద్రత కోసం, మన సంస్కృతి సాంప్రదాయాల కోసం, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమవుతుందన్నారు. కచ్చితంగా తెలంగాణలో బిజెపి సర్కార్ వస్తుందని ఆకాంక్షించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం విశ్వ గురువుగా అవుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు నేడు బైక్ ర్యాలీతో స్వాగతం

### -కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ పొంది వేములవాడకు వస్తున్న సందర్భంగా ఆది శ్రీనివాస్ కి స్వాగతం పలకడానికి జిల్లెల క్రాసింగ్ నుండి బైక్ ర్యాలీగా సిరిసిల్ల మీదుగా వేములవాడకు ఆదివారం నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి వేములవాడ అర్బన్, రూరర్, కోనరావుపేట చందుర్తి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ వకులావరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, చింతపండు రామస్వామి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ స్వామి



యాదవ్, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్ పులి రాంబాబు గౌడ్, సోయానేని కరుణాకర్, ముప్పిడి శ్రీధర్ , నాగుల విష్ణు,సాబీర్, గుర్రం తిరుపతి, సిరిగిరి శ్రీకాంత్, అరుణ్ తేజ, అడగట్ల అనిత, నాగుల మహేష్, దాడి మల్లేశం, కృష్ణ రాజేశం ఫెరోజ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా వినతులను పరిశీలించి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16:: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతిపత్రాలను శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. నూతన డ్రైనేజీ లైన్లు వేయడంతో పాటుగా మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని వివరించారు.

రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆనంద్‌నగర్ చౌరస్తా, సరూర్‌నగర్ గాంధీ బొమ్మ చౌరస్తా, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలంగాణ చౌరస్తా, కొత్తపేట ఓమ్ని నుంచి కొత్త పేట గ్రామం వైపు రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. ప్రజల నుంచి అందిన ప్రతి

సమస్యను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# దేశమంతా మోదీ గాలి వీస్తోంది

**-350 సీట్లతో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం**
**-తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ**
**-బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే**
**-బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపు**
**- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్**

కరీంనగర్, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి) అధికారంలో ఉన్నన్నాళ్లు అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులుసహా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లేనిపక్షంలో వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదని చెప్పారు?కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్ ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్ లో శనివారం పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం జరిగింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవిసహా మండల అధ్యక్షులు, ప్రధాన



కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. దీంతోపాటు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు?

కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు. వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టాలి. వాళ్లపై చర్యలు తీసుకోవాలి. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం సీజ్ చేయాలి. లేకుంటే విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. వీరితోపాటు ఇన్ని అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎం ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారు. వాళ్ల పాస్ పోర్టును కూడా స్వాధీనం చేయాలి. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి"అని డిమాండ్ చేశారు.బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. "ఆ మాటలు అనడానికి సిగ్గుండాలే? తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారు? 6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారు ప్రభుత్వ భూములన్నీ ఎందుకు అమ్ముకున్నారు నిరుద్యోగులకు ఉద్యోగాలెందు కియ్యలేదు? నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదు."అని ప్రశ్నించారు.పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు? దేశమంతా మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ గాలి వీస్తోంది. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోదీ అధికారంలోకి వస్తారని సర్వే సంస్థలు చెబుతున్నాయి. తెలంగాణలోనూ మోదీగాలి వీస్తోంది. మనకు పోటీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సోదిలో కూడా ఉండదు. మనం చేయాల్సిందల్లా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ ఇంటింటికీ తీసుకెళ్లడమే. ఈ విషయంలో కొంత వెనుకబడ్డాం? ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలి."అని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, వేములవాడ బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు, బిజెపి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ చేతులమీదుగా రాజన్న ఫార్మసీ ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన సువిధ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన రాజన్న ఫార్మసిని ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మసీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని, 24 గంటల పాటు షాప్ ఓపెన్ తో ఈ ఫార్మసీని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. షాపు యాజమాన్యం దినదిన అభివృద్ధి చెందాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మందులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫార్మసీ యజమానులు అనిల్, గంగరాజు, సాయి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒడిషా మాస్టర్స్ సింగిల్స్ టైటిల్ భారత్‌దే.. ఫైనల్స్‌కు చేరిన అయూష్-సతీష్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కటక్ వేదికగా జరుగుతున్న ఒడిషా మాస్టర్స్‌లో భాగంగా పురుషుల సింగిల్స్ టైటిల్ భారత్‌కే దక్కనుంది. సెమీఫైనల్స్‌లో భారత్‌కు చెందిన ఇద్దరు ఆటగాళ్లు అయూష్ శెట్టి, సతీష్ కుమార్ కరుణాకరన్‌లు తమ ప్రత్యర్థులను ఓడించి తుదిపోరుకు అర్హత సాధించారు. వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత అయూష్ శెట్టి.. శనివారం ముగిసిన పురుషుల సింగిల్స్‌లో 19-21, 21-14, 22-20 తేడాతో ఇండోనేషియాకు చెందిన అల్వి ఫర్హాన్ ను ఓడించాడు. ఇదివరకే ముగిసిన పురుషుల సింగిల్స్ తొలి సెమీఫైనల్స్‌లో సతీష్ కుమార్.. ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. సెమీస్‌లో సతీష్.. భారత్‌కే చెందిన కిరణ్ జార్జ్‌ను ఓడించి ఫైనల్ చేరాడు.

18 ఏండ్ల అయూష్‌కు అంతర్జాతీయ కెరీర్‌లో ఇదే తొలి సూపర్ 100 ఫైనల్. శనివారం అల్వితో జరిగిన పోరులో తొలి సెట్ ఓడినా రెండో సెట్‌లో పుంజుకున్న అయుష్ ఆ సెట్‌ను గెలుచుకున్నాడు. ఇక చివరి సెట్ హోరాహోరిగా సాగింది. అయుష్ ఫైనల్ చేరడంతో ఇరువురిలో ఎవరు గెలిచినా పురుషుల సింగిల్స్‌లో టైటిల్ మాత్రం భారత్‌కే దక్కనుంది.

# ఆది శ్రీనివాస్ కు వాసవి సత్రం చైర్మన్ తాటికొండ పవన్ సత్కారం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం చైర్మన్ తాటికొండ పవన్ కుమార్ శనివారం అసెంబ్లీలో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గా నియమితులైన ఆది శ్రీనివాస్ ను స్వామి వారి కండువాతో సత్కరించి, స్వీట్ తినిపించారు. రానున్న కాలంలో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు సేవ చేసే విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తాటికొండ పవన్ కుమార్ కోరుకున్నారు.

# సుస్థిరత రేటింగ్‌లలో మళ్లీ అగ్ర స్థానాలతో లానెక్సస్

హైదరాబాద్, డిసెంబర్ 16: సుస్థిరత్వం పరంగా లానెక్సన్ మరోసారి మెప్పిం చింది: డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ (DJSI) యూరప్‌లో, స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ "కెమికల్స్" విభాగంలో 100కి 79 స్కోర్‌తో మొదటి స్థానంలో నిలిచింది. DJSI వరల్డ్ లో మూడవ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా శీతోష్ణస్థితి వ్యూహం,నీళ్లు, ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్, వృత్తిపరమైన సురక్షిత విభాగాల్లో కంపెనీ బాగా స్కోర్ చేసింది.నవంబర్‌లో, రేటింగ్ ఏజెన్సీ MSCI ESG వరుసగా మూడోసారి లానెక్సస్ యొక్క ౦౦ రేటింగ్‌ను ధృవీకరించింది. ఇది స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీని "డైవర్సిఫైడ్ కెమికల్స్" పరిశ్రమలో అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా చేస్తుంది.అంతేగాకుండా ఎకో వాడిస్ ఆగస్టులో లానెక్సన్ ప్లాటినం సస్టైనబిలిటీ రేటింగ్‌ను ధ్రువీకరించింది. ఈ విశిష్టత ఎకో వాడిస్ ద్వారా రేట్ చేయబడిన 100,000 కంటే ఎక్కువ కంపెనీలలో అగ్రస్థానంలోని 1 శాతానికి ఇవ్వబడుతుంది.సుస్థిరత్వం దిశగా విజయవంతమైన పరివర్తనకు రుజువు"మేము పరిశ్రమ మరియు ప్రపంచ విలువ గొలుసుల పరివర్తనను చురుకుగా రూపొందించాలనుకుంటున్నాం. తద్వారా మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదం చేయాలనుకుంటున్నాం. డౌ జోన్స్ సస్టైనబిలిటీ సూచికలలో ర్యాంకింగ్ మరియు MSCI ESG మరియు ఇఇనీఎజీటతిబ ద్వారా మంచి రేటింగ్‌లు మేము సరైన మార్గంలో ఉన్నామని నొక్కి చెబుతున్నాయి"" అని లానెక్సస్ ఏజీ మేనేజ్ మెంట్ బోర్డ్ సభ్యులు హ్యూబర్ట్ ఫింక్ అన్నారు.

డౌ జోన్స్ సస్టైనబిలిటీ సూచీలు మరియు MSCI ESG రెండూ పర్యావరణం, సామాజిక బాధ్యత, కార్పొరేట్ గవర్నెన్స్ రంగాలలో కంపెనీలను మూల్యాంకనం చేస్తాయి. పర్యావరణం, కార్మికులు, మానవ హక్కులు, నైతికత మరియు సుస్థిరమైన సేకరణ రంగాలలో కంపెనీలను EcoVadis మూల్యాంకనం చేస్తుంది.

# వస్తు సంస్కృతి, జానపద కళలను కాపాడుకోవాలి

### -తెలుగు యూనివర్సిటీ వీసీ కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టు రమేశ్

హైదరాబాద్, డిసెంబర్ 16: గిరిజన వస్తు సంస్కృతి, జానపద విజ్ఞాన కళలను ధ్వంసం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలుగు యూనివర్సిటీ వీసీ టి.కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టు రమేశ్ అన్నారు. ఆద్యకళ సంస్థ వ్యవసా కుడు ప్రొఫెసర్ జయధీర్ తిరుమల్‌రావు ఆధ్వర్యంలో గోండు వస్తు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు నిర్వహించే 'కాడెల్ ఫెస్ట్ హైదరాబాద్ సంబురాలు -2023' కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా వీసీ, రిజిస్ట్రార్‌లు హాజరై శుక్రవారం ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడు తూ..మూలాల నుంచి వస్తున్న సంస్కృతిని కాపాడుకోవాలని, వస్తు సంస్కృతిని విద్యార్థులకు, పరిశోధకు లకు, భవిష్యత్ తరాలకు అందజేసే బాధ్యత మనదేనని చెప్పారు. ఆద్యకళ ఫౌండర్ ప్రొఫెసర్ జయధీర్ తిరుమల్‌రావు, జర్మనీలోని నట్టింగం ట్రెంట్ వర్సిటీ ప్రొఫెసర్ నికోల్ ధిమోరో, ఫ్రాన్స్‌లోని పాల్ వెలిరోమాంటో పిల్లర్ వర్సిటీ ప్రొఫె సర్ జోదిత్ బరాఖ్ మాట్లాడుతూ.. జానపద గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు చర్చలు, ప్రదర్శనలు, పరిశోధనలు జరపాల్సిన ఆవశ్యకత ఉన్నదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 'నెట్‌వర్క్ ఆన్ ది ట్రైబల్ అండ్ దలిత్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్' అనే అంశంపై గోండు కళాకారుల సంగీత విన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్లు గిరిజ, టి.విజయ్‌కుమార్, కె.సత్యనారాయణ, ప్రముఖ పరిశోధకుడు ఎంఎన్ శ్రీనివాసన్‌తో పాటు ఆదివాసీ పరిశోధకులు గుంజాల గోండి లిపి తొడ్సం దేవ్‌రావ్, మేస్రం దుర్గు, కుమ్రం మోహన్, పీహెచ్‌డీ స్కాలర్స్ బి.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ కవుల సంఘం మరియు
తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో
సుతారపు వెంకట నారాయణ గారి



'అక్షర లహరి'
కవితా సంపుటి ఆవిష్కరణ

సభాధ్యక్షులు : బైస దేవదాసు
నేటినిజం దినపత్రిక సంపాదకులు

ముఖ్య అతిథి : ఆచార్య కొలకలూరి ఇనాక్
పుస్తక ఆవిష్కర్త సాహితీ శిఖరం

గౌరవ అతిథి : డా॥అమ్మంగి వేణుగోపాల్
విశిష్ట అతిథి : డా॥ నాళేశ్వరం శంకరం
ఆత్మీయ అతిథి : అచార్య గోనా నాయక్
ప్రత్యేక అతిథి : బిక్కి కృష్ణ
ప్రముఖ కవి
పుస్తకసమీక్షకులు :డా॥ ఛందోజీ రావు
దొంతర బోయిన దైవాదీనం
ఆహ్వానం : అనుముల ప్రభాకరా చారి
సాహిత్య కార్యదర్శి
కవిసమ్మేళన నిర్వాహకులు
అధ్యక్ష, కార్యదర్శులు.
తెలంగాణ కవుల సంఘం.

సభా వేదిక: రవీంద్ర భారతి మొదటి అంతస్తు
సమయం: 17 డిసెంబరు 2023 అదివారం
సాయంకాలం 6 నుండి 8 గంటల వరకు



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.